## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 4 | గురువారం, ఏప్రిల్ 4, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2


## చంద్రబాబు, ప్రజలకు మధ్య



## యుద్ధం ఇది: సీఎం జగన్

చిత్తూరు : జగన్‌కు, చంద్రబాబుకు జరుగుతున్న యుద్ధం కాదు ఈ ఎన్నికలు.. ప్రజలను మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు, ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ యుద్ధంలో తాను ప్రజలపక్షాన ఉన్నానన్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 7వ రోజు బుధవారం సాయంత్రం చిత్తూరు జిల్లా పూతలపట్టు బైపాస్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, పూతలపట్టులో జన మహా సముద్రం కనిపిస్తోందన్నారు. "మంచి వైపున నిలబడి యుద్ధం చేయడానికి మీరంతా సిద్ధమా?. ప్రజలిచ్చిన అధికారంతో ప్రతి ఇంటికి మంచి చేశాం. ఒక వైపు విశ్వసనీయత, మరో వైపు మోసం.. నిజం ఒక వైపు, అబద్ధం మరో వైపు ఉన్నాయి. అబద్ధం, మోసం, అన్యాయం, తిరగోమనం, చీకటిని రిటర్న్ గిఫ్ట్‌గా ఇచ్చిన చంద్రబాబు మనముందే ఉన్నారు. ఒక్కడి పోరాటానికి ఇంతమంది వస్తున్నారు. ఇన్ని జెండాలు, ఇన్ని పార్టీల ఏకమవుతున్నాయి. కుట్రలు, కుంతంత్రాలు చేస్తున్నాయి.. ప్రత్యేకహోదా ఇవ్వని పార్టీ, హోదాలను అడ్డుకున్న మరో పార్టీ అంతా చంద్రబాబు పక్షమే. జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రం ముందు రెండు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి" అని సీఎం జగన్ పేర్కొన్నారు. పేదల వ్యతిరేకులు, పెత్తందార్లకు ఓడించేందుకు మీరంతా సిద్ధమా?. 175కి 175 అసెంబ్లీ సీట్లు గెలవడమే మన టార్గెట్. 25కి 25కి ఎంపీ సీట్లు గెలవడమే మన టార్గెట్ డబుల్‌సెంచరీ కొట్టేందుకు నేను సిద్ధం. ఎవరి వల్ల మీకు మంచి జరిగిందో ఆలోచించి నిర్ణయం తీసుకోండి" అని సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు. ఒక్క ఓటుపై ఐదేళ్ల భవిష్యత్ ఆధారపడి ఉంది. మే 13న జరగబోయే ఎన్నికల్లో మనందరి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి" సీఎం జగన్ కోరారు.

## సీఎం జగన్ నన్ను పశుపతి అన్నారు... ఆ మాట నేను అంగీకరిస్తున్నా : చంద్రబాబు



టీడీపీ అధినేత చంద్రబాబు ఈ సాయంత్రం కోనసీమ జిల్లా రావులపాలెంలో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ప్రశాంతతకు మారుపేరు కోనసీమ అని, గతంలో ఎప్పుడైనా ఇక్కడ హింస జరిగిందా? అని ప్రశ్నించారు. కానీ, ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అరాచకాలు జరుగుతున్నాయని, కబ్జాలు, దాడులు, హత్యలు, అక్రమ అరెస్టులతో ఏపీలో అస్తవ్యస్తంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ నిలబడాలి, రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలన్న ఉద్దేశంతో మేం ముగ్గురం కలిసి మీ ముందుకు వచ్చాం అని చంద్రబాబు పొత్తుల గురించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కూటమిదే గెలుపు అని, నూటికి నూరు శాతం మనమే గెలుస్తున్నాం అని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీని ఓడించి బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**ఆ మాట విని నవ్వుకున్నా**

సీఎం జగన్ మదనపల్లె సభలో తనపై చేసిన వ్యాఖ్యలను చంద్రబాబు ప్రస్తావించారు. నిన్న సీఎం జగన్ తనను పశుపతి అన్నాడని, ఆ మాట విని నవ్వుకున్నానని తెలిపారు. తనను పశుపతి అనడం పట్ల తానేమీ ఆశ్చర్యపోలేదని, పశుపతి అంటే ప్రపంచాన్ని రక్షించే శివుడు అని వివరించారు. అందుకే తాను శివ అవతారం ఎత్తాను అని చంద్రబాబు పేర్కొన్నారు.

"నన్ను పశుపతి అనడాన్ని అంగీకరిస్తున్నా... ప్రపంచాన్ని రక్షించడానికి ఆ శివుడు విషాన్ని కూడా గొంతులో పెట్టుకున్నాడు. ఐదేళ్లుగా మీరు చూస్తున్నారు... నన్ను అనేక మాటలు అన్నారు, మిత్రుడు పవన్ కల్యాణ్ ను అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అవన్నీ భరించాను, ఎన్నో అవమానాలు పడ్డాను. కానీ ఒకే పట్టుదల, ఒకే ఆలోచన... మళ్లీ తెలుగుజాతిని కాపాడుకోవాలి. ప్రజలను చైతన్యపరిచేందుకు తాను ప్రజాగళం చేపడితే, ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం చూసి నేనే చైతన్యవంతుడ్ని అవుతున్నా" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. రాధాకిషన్‌రావుకు ఏడు రోజుల కస్టడీ



హైదరాబాద్: ఫోన్ టాపింగ్ కేసులో మాజీ డీసీపీ రాధా కిషన్ రావును తమ కస్టడీకి కోరుతూ పోలీసులు వేసిన పిటిషన్‌పై బుధవారం నాంపల్లి కోర్టు విచారణ జరిపింది. ఈమేరకు రాధాకిషన్‌రావును పదిరోజుల కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టుకు తెలిపారు. అయితే రాధా కిషన్‌రావును ఏడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు పోలీసులు ప్రశ్నించానున్నారు. దీంతో గురువారం చంచలగూడ జైలు నుంచి పోలీసులు కస్టడీలోకి తీసుకోనున్నారు. కాగా ట్యాపింగ్ కేసులో రాధాకిషన్ రావు A4గా ఉన్నారు.

## రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం: కేటీఆర్



వికారాబాద్ జిల్లా: రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం.. అంటూ బీఆర్ఎస్ కార్యకర్తలకు మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో ఆ పార్టీ కార్యకర్తల సమావేశం లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల ంతా పాత బీఆర్ఎస్ నేతలేనన్నారు. చెవెళ్లలో కొండా, రంజిత్ రెడ్డి.. మల్కాజిగిరిలో ఈటల, సునీతా.. వరంగల్‌లో ఆరురి, కడియం కావ్య.. ఆదిలాబాద్‌లో నగేష్, భువనగిరిలో బూర.. వీరంతా బీఆర్ఎస్‌లో పనిచేసిన వాళ్లేనన్నారు. పోటీ చేయడానికి కాంగ్రెస్, బీజేపీలకు అభ్యర్థులు లేకపోవడంతో బీఆర్ఎస్‌నుంచి తీసుకెళ్లారంటూ కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

**నాకు ఎలాంటి సంబంధం లేదు**

'ఫోన్ ట్యాపింగ్ కు నాకు ఎలాంటి సంబంధం లేదు. ఎవరినో హీరోయిన్లను బెదిరించాను అనే ఓ మంత్రి మాట్లాడుతున్నారు. ట్యాపింగ్ వ్యవహారానికి నాకు ఎలాంటి సంబంధం లేదు. లేదు ఇలాగే ఆరోపణలు చేస్తే ఎవరిని వదిలిపెట్టము. తాట తీస్తాం. నేను భయపడను' అను కేటీఆర్ పేర్కొన్నారు.

## మెదక్ మనకు ఎంతో ప్రతిష్ఠాత్మకం.. సీటును గెలుచుకుందాం: రేవంత్

### కష్టపడండి.. కలిసికట్టుగా ముందుకు సాగండని పిలుపు
### మెదక్‌లో పార్టీకి పూర్వవైభవం తీసుకుని వద్దామన్న రేవంత్ రెడ్డి
### సీటును కాంగ్రెస్ ఖాతాలో వేద్దామన్న ముఖ్యమంత్రి



ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం మనకు ఎంతో ప్రతిష్ఠాత్మకమని... ఈ స్థానంలో పార్టీని గెలిపించి పూర్వ వైభవం తీసుకువద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి నివాసంలో మెదక్ పార్లమెంట్ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జ్‌లు, పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, బీజేపీ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందన్నారు. ఇదే అదనుగా అందరం కలిసికట్టుగా పనిచేసి మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే విధంగా కృషి చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజల్లో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో మన పథకాలే ప్రచారాస్త్రాలుగా విజయం సాధించ డానికి కృషి చేయాలన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇంఛార్జ్‌లు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్‌కు ఓటేసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జ్‌లు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.



## అవమానించేందుకే అరెస్ట్ చేశారు: కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అరెస్ట్, ట్రయల్ కోర్టు కస్టడీ తీర్పును సవాల్ చేస్తూ మార్చి 23న అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సీఎం కేజ్రీవాల్ పిటీషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మతో కూడిన ఏకసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్వీ వాదనలు వినిపిస్తున్నారు. తన క్లైంట్ అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా సాక్ష్యాధారాలు లేవని తెలిపారు. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసేముందు ఆయన నివాసం వద్ద ఎటువంటి స్టేట్‌మెంట్ తీసుకోలేదని కోర్టుకు తెలిపారు. అరెస్ట్?కు ముందు ఈడీ అసలు అటువంటి ప్రయత్నమే చేయలేదని కోర్టుకు తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్ పారిపోయే అవకాశం ఉందా?. ఆయన ఒకటిన్నర ఏళ్లలో ఎవరైనా సాక్షిని ప్రభావితం చేయడానికి ప్రయత్నించారా?. ప్రశ్నించడానికి నిరాకరించారా? అని సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్వీ ఈడీని ప్రశ్నించారు. అంతకుముందు హైకోర్టులో హాజరుపరిచే క్రమంలో సీఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ..'ఎన్నికల సమయంలో నన్ను అవమానపరిచేందుకు అరెస్టు చేశారు. ఎన్నికల ప్రచారాన్ని ఆపేందుకు అరెస్టు చేశారు. ఈడీ నా నుంచి ఎలాంటి స్టేట్‌మెంట్ రికార్డ్ చేయలేదు' అని అన్నారు. ఇక.. ఈడీ కస్టడీ ముగిసిన అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టు సోమవారం జ్యుడీషియల్ కస్టడీ విధించగా.. అయన్ను తీహార్ జైల్‌క తరలించారు. కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ ఏప్రిల్ 15 వరకు కొనసాగుతుంది. మార్చి 21 తేదీన సాయంత్రం ఈడీ రెండున్నర గంటల పాటు విచారించి.. అనంతరం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.



## ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని మంత్రికివినతి

జన సముద్రం న్యూస్ మునగాలజర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి, ఉత్తంకుమార్ రెడ్డికి సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారంగుల అంజన్ గౌడ్, ప్రింట్ %ఢ% ఎలక్ట్రానిక్ ఆదరణలో ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంతకాల తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇబ్బందులను అంజన్ గౌడ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. గత కొంతకాలంగా ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నామని, ఎన్నికల ప్రచారంలో సైతం ఈ విషయం మీ దృష్టికి తీసుకు వచ్చామని గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున, ఆదేశాలు ఇవ్వలేనని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జర్నలిస్టుల సమస్య పరిష్కరిస్తానని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె హెచ్ 143 జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాంధీ,కోట రాంబాబు, సిహెచ్ సురేష్,ఎం సురేష్ టి నాగరాజు, కే సైదులు, సిహెచ్ శ్రీకాంత్, టి లక్ష్మణ్, గోపాల్ ,జి రాము, షేక్ నజీర్, కె వాసు, సంపత్, సిహెచ్ , ఎల్ రమేష్, కే నరేష్, శ్రీహరి, వేణుగోపాల్, లింగయ,బసవయ్య, శీను, జర్నలిస్టులు పాల్గొన్నారు



## గుండెపోటుతో గోవింద్రాల రేషన్ డీలర్ కిషన్ మృతి

### నివాళులర్పించిన పలువురు రాష్ట జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు

కామేపల్లి జన సముద్రం ఏప్రిల్ 3:కామేపల్లిమండలంలోని గోవింద్రాల గ్రామానికి చెందిన రేషన్ షాప్ డీలర్ లాకావత్ కిషన్ (40) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన పార్థివదేహాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న జిల్లా కార్యదర్శి భానోత్ నరసింహ నాయక్ సందర్శించి నివాళులర్పించారు. కిషన్ కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడద్దని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, పత్తే అహ్మద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, లాకావత్ సునీత,కామేపల్లి సొసైటీ చైర్మన్ రాంబాబు, మండల కాంగ్రెస్ నాయకులు డి సత్యనారాయణ, డి రామకృష్ణ, బావ్ సింగ్, డీలర్ల సంఘం మండల అధ్యక్షులు నాగప్రసాద్, కుమార్, ద్రౌపది, రవి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## ముమ్మురంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులు

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, బోనకల్ మండలం ముష్టికుంట్ల, చిరునోముల ,గోవిందపురం తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మికులు విస్తృతంగా చేస్తున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత నాలుగు నెలల నుండి చేసిన పనులకు బిల్లులు రాక కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. కావున వెంటనే కూలీలకు బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం బోనకల్ మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. లేనియెడల కూలీలతో మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు భద్రాచలం, వెంకన్న ,ఉపేందర్, రాము, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ మహొత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన: కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన దేవరుప్పుల రాజలింగం కుమార్తె వివాహమహొత్సవానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదళ్ సభ్యులు ఎండి.మోయిన్, కాసుల రాఘవేందర్ గౌడ్,ఎలుగుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నామను గెలిపించి, పార్లమెంట్ కు పంపిద్దాం

### కసి తో పని చేసి నామను గెలిపించాలి

### నామ ను గెలిపించి కేసీఆర్ కు అండగా నిలుద్దాం

### ప్రజలు గోస పడుతున్నారు..

### కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెడతారు



బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, మండలంలోని, జానకీపురంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సన్నాహక సమావేశంలో నామ నాగేశ్వరరావు, తాతా మధు, వద్దిరాజు రవిచంద్ర, లింగాల కమలరాజ్, కొండబాల కోటేశ్వరరావు. మోసపోయామని ఇప్పుడు ప్రజలు గోస పడుతున్నారు... వారి ఆలోచనలతో ఏకీభవించి, కసి తో పని చేసి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బోనకల్ మండలం జానకీపురం గ్రామంలో మంగళవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రజలు ఓట్లేసి ఇచ్చిన అధికారం వల్లనే రెండు సార్లు పార్లమెంట్ కు పోయి ప్రజల వాణిని, వారి గొంతుకగా వినిపించానని అన్నారు. నేను పార్లమెంట్ లో ఉన్నా ఎప్పుడూ జిల్లా ప్రజల జాసే ఉంటుందని అన్నారు. మళ్లీ మూడోసారి గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. కష్ట కాలం లో నన్ను గెలిపించి, కేసీఆర్ కు అండగా ఉండాలని పేర్కొన్నారు. కేసీఆర్ ఆశీర్వాదం తో పార్లమెంట్ లో ఎన్నో సమస్యలపై గళం విప్పి, కేంద్రంపై పోరాడి, అనేకమైనవి సాదించానని చెప్పారు.కాంగ్రెస్, బీజేపీ నుంచి గెలిచిన తెలంగాణ ఎంపీలు ఏనాడు రాష్ట్రం గురించి మాట్లాడిన సందర్భం లేదన్నారు. తన కృషి వల్లనే జిల్లాలో రాష్ట్ర రహదారులు జాతీయ రహరులుగా మారాయని, భద్రాచలం - కొవ్వూరు రైన్ కోసం 120 కి పైగా కేంద్రానికి లెటర్లు రాశానని, కేంద్ర మంత్రులను, అధికారులను పెద్ద ఎత్తున కలిసిన ఫలితంగా ఇవన్నీ సాధ్యమయ్యాయని అన్నారు. జిల్లా లో జరిగిన ప్రతి అభివృద్ధి లో నామ ముద్ర ఉంటుందని స్పష్టం చేశారు.10 ఏళ్లలో కేసీఆర్ దిశా నిర్దేశకత్వంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధిని సాధించిందని , వరి ఉత్పత్తి లో దేశంలోనే నెంబర్ వన్ ప్రగతి సాధించామని చెప్పారు. మాయ, మోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వల్ల ఈ నాలుగు నెలల కాలంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలన వస్తే ఎలా ఉంటాదో గతంలో కేసీఆర్ చెప్పినట్లే కాంగ్రెస్ పాలన జరుగుతుందని, కష్టాలకు విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుతున్నారని అన్నారు. రైతు బిడ్డగా ప్రజల కష్టాలు దగ్గరగా కళ్లారా చూశాను... గత కాంగ్రెస్ పాలనలో కరెంట్, సాగు, తాగునీటి సమస్యలు తో పాటు అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఎప్పుడూ ధర్నాలు చేసే వారమని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు అవే పరిస్థితులు దాపురించాయని అన్నారు.కష్ట కాలంలో పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని, తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు అండగా నిలవాలని నామ నాగేశ్వరరావు కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో నామను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని, బోనకల్ మండలం నుంచి మంచి మెజార్టీ తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. నామ గెలిస్తేనే తెలంగాణ ప్రజల హక్కులు కోసం, పెండింగ్ నిధులు, ప్రాజెక్టులు , ఇతర సమస్యలు సాదించడానికి, పార్లమెంట్ లో జిల్లా వాణి వినిపించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. నామ గెలిస్తేనే తెలంగాణ బిడ్డల ప్రయోజనాలు నెరవేరుతాయని మధు అన్నారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ... ఉత్తమ పార్లమెంటేరియన్ నామ గెలుపు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరమన్నారు. నామను గెలిపించి కేసీఆర్ కు అండగా ఉండాలన్నారు. ఏదో జరుగుతుందని ప్రజలు ఆశించి, కాంగ్రెస్ ను గెలిపించారని, అదే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రు కాల్చి, వాత పెట్టబోతున్నారని అన్నారు. నామ గెలుపు ఒక మైలు రాయిగా నిలిచి పోతుందని అన్నారు. జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ.... కష్టకాలంలో నామను మంచి మెజార్టీతో గెలిపించుకుని, కేసీఆర్ కు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. అందరూ సమైఖ్య%శీ%గా కలసి పని చేసి, నామ కు మెజార్టీ తీసుకురావాలన్నారు. పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బంధం శ్రీనివాసరావు, బాణోత్ కొండ, మోదుగుల నాగేశ్వరరావు, జంగా రవి, గద్దల వెంకటేశ్వర్లు, వేమూరి ప్రసాద్, కాకాని శ్రీనివాసరావు , తన్నీరు రవి, నామ సేవా సమితి నుంచి రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు ను పార్టీ కార్యకర్తలు శాలువతో సత్కరించి, తమ అభిమానం చాటుకున్నారు.

# రైతులపై కాంగ్రెస్ ది కపట ప్రేమ

### మీ ఆరు గ్యారంటీలో రైతులకు ఇచ్చిన గ్యారెంటీ ఏమైంది ?

### 15వేల రైతు భరోసా, 2 లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారు ?

### మాయమాటలతో రైతాంగాన్ని మోసం చేసింది కాంగ్రెస్



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ ఏప్రిల్ 3:రైతాంగాన్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, అధికారంలోకి రావడానికి రైతులను మభ్యపెట్టి అనేక హామీలు గుప్పించి నేడు దాటవేసే దోరణిలో ఉందని, అరు గ్యారంటీలో రైతులకు ఇచ్చిన గ్యారెంటీనీ అమలు చేయలేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగు నీరు లేక పంటలను కాపాడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం రైతులు అనేక కష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, సాగునీరు అందించక తీవ్ర ఇబ్బందులు పెడుతుందనీ ఆరోపించారు. రైతన్నలు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు సాగునీరు లేక నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. రెండు లక్షల రుణమాఫీ , 15వేల రైతు భరోసా, కౌలు రైతులకు ఇస్తామనీ రైతులను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతంగంపై చిత్తశుద్ధి ఉంటే పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలనీ, తక్షణమే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలనీ,. ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలనీ , తాలు, తేమ, తరుగుతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ,ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలనీ,రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలనీ,. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలనీ,సమగ్ర పంటల బీమా ను అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలనీ,కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలనీ బిజెపి జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అసెంబ్లీ ప్రబారి డాక్టర్ విజయ చందర్ రెడ్డి గారు అసెంబ్లీ కన్వీనర్ మాడా గౌతంరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు,జిల్ల కార్యదర్శి, మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ గారు జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు జిల్లా సెక్రెటరీ సిహెచ్ నరసింహారాజ్ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రటరీ ఆకుల రాజేందర్ మండలాధ్యక్షులు గంగిశెట్టి రాజు, జీడి మల్లేష్, రామిడి ఆదిరెడ్డి, సంపెల్లి సంపత్ రావు సర్పంచ్ శ్రీనివాస్ సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి తూముల శ్రీనివాస్, యాంసానీ శశిధర్, తిప్ప బత్తిని రాజు, మోతే తిరుపతి, పల్లెపు రవి కొలిపాక వెంకటేష్ గుర్రం సంతోష్ బాబర్ తదితరులు పాల్గొన్నారు.



## డి ఆర్ డి ఓ ఆకస్మిక పర్యటన

జన సముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి, ఎప్రిల్ 3, మంచిర్యాల జిల్లా తాండూర్ గ్రామ పంచాయతీ లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆకస్మికంగా పర్యటించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ , అడిషనల్ పిడి దత్తారాం తో కలిసి ఎంపీపీ కార్యాలయంలో సమావేశం అనంతరం తాండూర్ గ్రామ పంచాయతీ లో పర్యటించి తాండూర్ నర్సరీనీ పరిశీలించారు. నర్సరీలో 99% జర్మినేషన్ ఉందని అన్నారు. ఏవైనా మొలకెత్తని మొక్కల స్థానంలో వెంటనే కొత్త మొక్కలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతిరోజు రెండుసార్లు మొక్కలకు నీళ్లు పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ , పంచాయతీ కార్యదర్శి తపాస్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం నిలువ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు



జన సముద్రం న్యూస్ గాంధారి గాంధారి మండలంలో గండిపేట గ్రామానికి చెందిన బండారి రామకృష్ణ ఇంటి నందు బుధవారం పోలీసులు సోదా చేయగా అతని దగ్గర అక్రమంగా నిల్వ ఉంచిన దాదాపు 35 వేల రూపాయల విలువగల 180 క్వార్టర్ మద్యం సీసాలను స్వాదినపరుచుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు





## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి: హరీష్ రావు

### ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలి:మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 3 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరై మాట్లాడారు.జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించడం కోసం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా అహర్నిశలు కృషి చేయాలని శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి,జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,గాదరి కిషోర్,చిలుమూర్తి లింగయ్య, బూడిద బిక్షమయ్య గౌడ్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రోటిగూడ సామాజిక సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రోటిగూడ గ్రామంలో రోటిగుడ సామాజిక సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజుల క్రితం గోనే రామక్క కుమారుడు గోనె నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు గోనె రామక్కది చాలా నిరుపేద కుటుంబం కావడంతో తినడానికి తిండి లేక సతమతమవుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న రోటిగుడ సామాజిక సంక్షేమ కమిటీ గోనె రామక్క కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ పాలాజీ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ గత సంవత్సరం మహాశివరాత్రి రోజున ఏర్పాటు చేసుకున్న సామాజిక సంక్షేమ కమిటీ దాతల విరాళాలతో నిరుపేదలను ఆదుకుంటుందన్నారు ఈ యొక్క కమిటీకి విరాళాలలా సేకరణ పుట్టినరోజులు, పెళ్లి రోజులు, శుభకార్యాలు, పండగలకు, విరాళాలలు సేకరించి సేకరించిన విరాళాలతో అర్హులైన నిరుపేదలను గుర్తించి సహాయం చేయడం జరుగుతుందని అన్నారు విరాళాలు అందించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ పాలాజీ శ్రీనివాస్, గాజుల సత్తయ్య, ఉప్పు శ్రీనివాస్, గోనె గట్టయ్య, శివనూరి శ్రీనివాస్, పాదం రాజిరెడ్డి, ఉప్పు నర్సింగ్, పులిశెట్టి లవన్ కుమార్, నీరటి మల్లేష్, గోనె గోపాల్, ములంగిరి చంద్రయ్య, గోనె రమేష్ గ్రామ సామాజిక కార్యకర్తలు విరాళాల దాతలు పాల్గొన్నారు.



# రిటైర్ మెంట్ తర్వాత సమాజ సేవకు అంకితం కావాలి

### బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ టీచర్ చెనగాని ఈదయ్య గౌడ్ కు ఘనంగా సన్మానం

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్.3దేవరకొండ పట్టణంలో రిటైర్డ్ టీచర్ చెనగాని ఈదయ్య గౌడ్ కు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానం చేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఇతను ప్రస్తుతం ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్ గా కొండమల్లేపల్లి జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో పదవి విరమణ పొందినారు. ఇతను 30 సంవత్సరాల ఉపాధ్యాయునిగా పనిచేసి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది నైపుణ్యవంతులుగా తయారు చేశారు. రిటైర్మెంట్ అయిన తర్వాత సంఘానికి సమాజానికి సమాజ శ్రేయస్సు తోడ్పడి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి లింగయ్య, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాచమల్ల నాగయ్య ముదిరాజ్,ఒడ్డెర సంఘం డివిజన్ అధ్యక్షులు కృష్ణ,బీసీ సంఘం పట్టణం ప్రధాన కార్యదర్శి పున్న శ్రీనివాస్,దళిత దండోరా సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు, మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్,వనం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా శ్రద్ధాంజలి

### బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 344వ వర్ధంతి వేడుకలు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్ . 3

దేవరకొండ పట్టణంలోని దేవి టాకీస్ ముందు బిఎన్ఆర్ కాలనీ వద్ద ఏర్పాటు చేసినటువంటి చత్రపతి శివాజీ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చత్రపతి శివాజీ నేటి సమాజంలో ఉన్న యువతకు ఆదర్శమని హిందూ సమాజాన్ని,సంస్కృతిని, ధర్మాన్ని సంరక్షించిన వారిలో అగ్రగాన్యుడిగా పేరుగాంచిన వీరుడు రాయగడ్ కోటలో శివాజీని క్షత్రియ రాజులందరూ అధిపతిగా కీర్తిస్తూ చత్రపతి అని బిరుదు ఇచ్చారు. నేడు ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాలు ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి లింగయ్య, అడ్వకేట్ ఇంద్రవర ప్రసాద్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వి టి,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాచమల్ల నాగయ్య ముదిరాజ్,ఒడ్డెర సంఘం డివిజన్ అధ్యక్షులు కృష్ణ,బీసీ సంఘం పట్టణం ప్రధాన కార్యదర్శి పున్న శ్రీనివాస్,దళిత దండోరా సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు, మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్,వనం బుచ్చయ్య, రజక సంఘం నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలి: దొడ్డి కొమురయ్య కమిటీ అధ్యక్షుడు సోము రమేష్ కురుమ

### చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కురుమ సంఘం నాయకులు




జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద దొడ్డి కొమరయ్య దొడ్డి కొమరయ్య 97వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య కమిటీ అధ్యక్షులు సోము రమేష్ కురుమ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని భూమికోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ సమాజంలో ప్రశ్నించే తెగువను పోరాట స్ఫూర్తిని రగిలించి నిజాం దురాగతాలకు వ్యతిరేకంగా ప్రారంభించిన సాయుధ పోరాటంలో తెలంగాణ గడ్డ పై ఒరిగిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య కమిటీ గౌరవ అధ్యక్షుడు జాన సత్యనారాయణ కురుమ,ప్రధాన కార్యదర్శి గుదే శ్రీశైలం కురుమ,మాజీ కోఆప్షన్ సభ్యుడు మంగ అశోక్ కురుమ, కురుమ సంఘం మండల అధ్యక్షుడు సోమ ముత్యాలు కురుమ,భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య కురుమ,గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి వీరబోయిన లక్ష్మీనారాయణ యాదవ్,మండల ఉపాధ్యక్షులు పర్వతం శ్రీశైలం యాదవ్,గొర్రెల మేకల పెంపకదారుల సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు జంగయ్య యాదవ్, మాజీ విజిలెన్స్ మెంబర్ మంచాల నరహరి,గొల్ల కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ ఏప్రిల్: ప్రతినిధిపారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ లతో కలసి జిల్లా ఎన్నికల అధికారి ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. జిల్లాలోని మేడ్చల్ మల్కాజ్గిరి, కుకుట్ పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ ఐదు నియోజకవర్గాలలో గల 2425 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్ లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 కంట్రోల్ యూనిట్లు, 738 బ్యాలెట్ యూనిట్లు, 827 వివి ప్యాట్ లు కేటాయించగా, మల్కాజ్గిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 కంట్రోల్ యూనిట్ లు, 522బ్యాలెట్ యూనిట్లు, 585 వివి ప్యాట్ లను, కుకుట్ పల్లి, నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 కంట్రోల్ యూనిట్లు, 521 బ్యాలెట్ యూనిట్లు, 583 వివి ప్యాట్ లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు 740 కంట్రోల్ యూనిట్లు, 740 బ్యాలెట్ యూనిట్లు, 828 వివి ప్యాట్ లు, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు 508కంట్రోల్ యూనిట్లు, 508 బ్యాలెట్ యూనిట్లు, 569 వివి ప్యాట్ లు, మొత్తం 3029 సియు లు, 3029 బియు లు, 3393 వివి ప్యాట్ లు కేటాయించడం జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంబజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి ర్యాండమైజేషన్ కు సంబంధించిన హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధంతో నీటి తరలింపు సరైంది కాదు .ప్రజల దాహార్తిని తీర్చండి నీటి పంపిణీలో సమన్యాయం పాటించాలి ములకలపల్లి రాములు డిమాండ్




జనసముద్రం న్యూస్ మునగాలనాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని నిర్బంధంగా పోలీసులను అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి నిర్బంధంగా నీటిని పాలేరుకు తరలించటం సరియైనది కాదని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన పాలేరు తో పాటు సూర్యాపేట జిల్లాలోని సాగర్ ఎడమ కాలువపై ఆధారపడిన గ్రామాల్లో సాగర్ నీటితో చెరువులు కుంటలు వెంటనే నింపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మునగాల.మాజీ జడ్పిటిసి.ఎంపీపీ ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు బుధవారం మునగాల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలోని సాగర్ ఎడమకాలపై ఆధారపడిన రైతంగం వేసంగిలో పంటలు వేసి.వేసిన పంట చేతికి రాక పొట్ట దశలో ఎండిపోయి పంట చేతికి రాక. త్రాగటానికి మంచి నీరు కూడా దొరకక గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు కానీ పాలేరుకు నీటిని తరలింపులో ఎన్ఎస్పి అధికారులు పక్షపాతంగా ఎవరిస్తూ సూర్యాపేట జిల్లాలోని సాగర్ ఎడమ కాలువ ప్రాంతా రైతాంగం పై చవితి తల్లి ప్రేమ చూపుతున్నారని వారు విమర్శించారు ఏప్రిల్ మాసంలోనే తీవ్రమైన నీటి ఎద్దడి వల్ల భూగర్భ జలాల అడుగంటి గ్రామాల్లో మంచినీరు కూడా దొరికే పరిస్థితి లేదు ఈ పరిస్థితుల్లో సాగర్ ఎడమ కాలువ ద్వారా వదిలిన నీటిలో కొంత బాగా నైనా హుజూర్నగర్..కోదాడ నియోజకవర్గ ప్రాంతాలకు ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్బంధంగా తూముల దగ్గర పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగించి రైతాంగాన్ని ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి నీటిని పాలేరుకు తరలించడం సరైన కాదని వారు విమర్శించారు నీటి పంపిణీలో సమన్యాయం పాటించాల్సిన ఎన్ఎస్పి అధికారులు పక్షపాతంగా వ్యవహరించటం సరైన కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు పాలేరు రిజర్వాయర్ తో పాటు కోదాడ. హుజూర్నగర్ నియోజకవర్గ గ్రామాలకు సాగర్ ఎడమ కాలువ నీటి ద్వారా చెరువులు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు ఇప్పటికే సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన కరువు వచ్చి గ్రామాల్లో మంచినీరు కూడా దొరకడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా నీటిపారుదల శాఖ మంత్రిగారు జోక్యం చేసుకొని సాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్న కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం లో ఉన్న గ్రామాలతో పాటు పెన్ పహాడ్..మండలంలోని లిఫ్ట్ ఆధారిత గ్రామాల్లో చెరువులు కుంటలు నింపి ప్రజల దాహార్తిని తీర్చాలని విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో ప్రజలు. రైతాంగం ప్రత్యక్ష పోరాటలకు సిద్ధమవుతారని వారు హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోంపంగా జానయ్య జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి రాపోలు సూర్యనారాయణ కిన్నెర వెంకన్న నారసాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి మండల కేంద్రనికి చెందిన పీఏ పల్లి మండల వైస్ ఎంపీపీ బామ్మర్ది శ్రీ గోలి నాగరాజు కుమారుడు మొదటి పుట్టినరోజు వేడుక దేవరకొండ రోడ్ సమీపంలో జయ ప్రియ గార్డెన్ లో జరిగిన కార్యక్రమానికి హాజరైచిన్నోడికి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ , మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి ,పీఏ పల్లి మండల అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్ , తెరా సత్యం రెడ్డి , సతీష్ రెడ్డి , కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో బీసీ ప్రతినిధుల సమావేశం



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.03, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీసీ ప్రతినిధులు సమావేశం నిర్వహించారు.ఏప్రిల్ 11న జరిగే జయంతి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఉత్సవాల కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మాటూరి అశోక్,మెరుగు మధు,కొత్త నరసింహస్వామి,బండ శ్రీకాంత్, పిట్టల బాలరాజు, శ్యామల శోభన్ బాబు,ఎండి ఇమ్రాన్,కొత్త బాలరాజు,సాయికుమార్,మచ్చ నరసింహ గౌడ్, దేవరకొండ నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.






# దామెర చింతలపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఎల్కతుర్తి ఏప్రిల్ 3 జన సముద్రం న్యూస్

ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం దామెర, చింతలపల్లి, కేశపూర్ తిమ్మాపూర్,కోతులనడుమ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి ఎం రాజ్ కుమార్ మనోహర్ రావు సీనియర్ ఇన్స్పెక్టర్ డి సి ఓ ఆఫీస్ హనుమకొండ వారు ప్రారంబించడం జరిగినది. ఈ కార్యక్రమములో ఏ ఈ ఓ కల్యాణి,రోజా ఎల్కతుర్తి విశాల సహకార సంఘం సి ఈఓ తిరుపతి, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# పర్మిట్ లేని పాత బస్సులను నడుపుతున్న అక్షర స్కూల్ యాజమాన్యం

## 2020లోనే ముగిసిన బస్సు ఇన్సూరెన్స్, ఫిట్నెస్, టాక్సీ, బ్రేక్స్ వ్యాలిడిటీ







బయ్యారం గార్ల మండలం ప్రతినిధి పల్లె పొంగు ఉపేందర్ జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 3 వ్యాలిడిటీ అయిపోయిన వ్యాన్లను తిప్పుతున్న స్కూల్ కరెస్పాండెంట్ రమేష్. మననేవ్వరు పట్టుకుంటారనే ధీమా... పట్టుకున్న అధికారులు అంత మా బంధువులే అనే ధైర్యం. ఇంత జరుగుతున్న నిమ్మకు నీరు ఎత్తని రవాణాశాఖ అధికారులు.శనార్తి తెలంగాణ బయ్యారంమహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గంధంపల్లి పరిధిలో నడుపుతున్న అక్షర ప్రవేట్ స్కూల్ కరస్పాండెంట్ బోడ రమేష్ రవాణా శాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్లు లేని పాత బస్సులను నడుపుతున్నాడని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.అయితే గత కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలలా కంటే ప్రవేట్ పాఠశాలలకే విద్యార్థినీ విద్యార్థులు ఎక్కువ వెళ్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని లాభర్జనే ద్వేయంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉండబడే గిరిజన ఆదివాసి ప్రజల దగ్గర అధిక ఫీజులు వసూళ్లు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అక్షర ప్రైవేట్ స్కూల్లో చదివే విద్యార్థిని విద్యార్థులను స్కూళ్లకు మరియు తిరిగి ఇంటికి పంపించేందుకు ఎక్కువగా మినీ బస్సులోనే వాడుతుంటారు. అయితే ఈ ప్రవేట్ పాఠశాలలో వాడే బస్సులకు రవాణా శాఖ నియమ నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం పిట్ నెస్ సర్టిఫికేట్ తోపాటు పొల్యూషన్, పొందాల్సి ఉంటుంది. అలాగే పాఠశాల బస్సులను సులభంగా గుర్తించడానికి రెండు వైపులా పాఠశాల పేరు కనబడే విధంగా రాయించాలి. బస్సు లోపలి మరియు వెలుపల భాగం డ్రైవర్ ఫోన్ నెంబర్ వంటి వివరాలు, మరియు బస్సు కిటికీలకు గ్రిల్స్ పెట్టించాలి, స్కూల్ బస్సుల్లో ప్రయాణించే పిల్లల భద్రతను నిర్ధారించడానికి బాధ్యత మేనేజర్ ను పెట్టాల్సి ఉంటుంది... కానీ ఇవేమీ పట్టదు అన్నట్లు అక్షర ప్రవేట్ స్కూల్ కరస్పాండెంట్ బోడ రమేష్ రవాణా శాఖ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ 2020 సంవత్సరంలోనే అయిపోయిన పిట్ నెస్, ఇన్సూరెన్స్, బ్రేక్స్ వ్యాలిడిటీ అయిపోయిన బస్సులను ఉపయోగిస్తూ చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శలు చేస్తున్నారు. బస్సుల సంగతి అటుంచితే ఆటోలు, టాటా ఏసీలు, వ్యాన్లుకు ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండానే విద్యార్థులను ఇంటికి పంపిస్తున్నారని, అంతే కాదు అక్షర ప్రవేట్ స్కూల్లో చదివే చాలామంది విద్యార్థులు భద్రంగానే ఇంటికి వస్తారా అనే అనుమానం తల్లిదండ్రుల్లో ఆందోళనకు గురైతున్నారు. ఫిట్ నెస్, ఇన్సూరెన్స్, టైర్లు మంచిగా లేని బస్సులు తిప్పితే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆరోపణలు చేస్తున్నారు. గత మూడు రోజులుగా గంధంపల్లి కొత్తపేట అక్షర ప్రవేట్ స్కూల్ పై వరుస కథనాలు వస్తున్నప్పటికీ సంబంధిత రవాణా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో కరస్పాండెంట్ బోడ రమేష్ కు సంబంధిత జిల్లా అధికారులకు ఏదో ఆర్థిక లావాదేవీల సంబంధాలు ఉన్నట్లు పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా అక్షరా ప్రైవేట్ స్కూల్ బస్సులపై రవాణా శాఖ జిల్లా అధికారులు, విద్యాశాఖ జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి పసి పిల్లల ప్రాణాలకు రక్షణ కల్పించాలని తల్లి దండ్రులు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనాలి

### ఆర్డీవో సూరజ్ కుమార్






జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి( ఏప్రిల్ 3): ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటింగ్ లో పాల్గొనాలని ఆర్డిఓ సూరజ్ కుమార్ అన్నారు. బుధవారం మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడలో ఓటర్లకు అవగాహన ర్యాలీ పై 5 కే రన్ ను తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరామ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైందని అన్నారు. ప్రతి ఒక్కరు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని ఆయన సూచించారు. తుక్కుగుడ అయ్యప్ప గుడి నుండి ఇమామ్ గుడా విలేజ్ వరకు ఓటర్ల కు అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్యాబ్ సిటీ రోడ్డు వద్ద ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి తుక్కుగూడ కమిషనర్ వెంకటరామ్, బడంగ్పేట్ మీర్పేట్, జెల్పల్లి పురపాలక సంఘం కమిషనర్లు చంద్రశేఖర్ రఘు, వాణి తాసిల్దారులు విజయలక్ష్మి, గోపాల్ మున్సిపాలిటీ, రెవెన్యూ ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం లేదు

### మహిళలకు సగం ధరకే టికెట్.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 3 ఏప్రిల్ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం లో భాగంగా కొంత ఖేదం ఎదురౌతుంది.మహిళలకు ఉచిత ప్రయాణం అంశంపై ప్రభుత్వం ఒక నిర్ణయం ప్రకటించి ఆచరణ దిశగా అడుగులు వేస్తుంది.ఉచిత ప్రయాణం మహిళలు నిజంగా ప్రయోజనం పొందినప్పటికీ దాని దుర్వినియోగం మరియు ఇతర ప్రయాణికులకు అసౌకర్యం గురించి ఆందోళనలు కలిగిస్తున్నాయి.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం దుర్వినియోగం చేయడం హైలైట్ చేయబడిన ముఖ్య సమస్యలలో ఒకటి.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు అందించడం అనేది లింగ సమానత్వాన్ని పెంపొందించడానికి మరియు మహిళలకు రవాణా సౌకర్యాన్ని కల్పించడానికి ప్రగతిశీల అడుగు అని నిర్వివాదాంశం. ఏది ఏమైనా కొంతమంది మహిళలు అనవసరమైన ప్రయాణాలు చేయడం ద్వారా ఈ ప్రయోజనాన్ని దుర్వినియోగం చేస్తున్న సందర్భాలను నివేదికలు సూచిస్తున్నాయి.అనవసరమైన పనుల కోసం ఎక్కువ దూరం ప్రయాణించడం అంటే అల్పమైన ప్రయోజనాల కోసం ఉచిత బస్ ప్రయాణాలను దుర్వినియోగం చేయడం గమనార్హం.టి.యస్.ఆర్టిసి డ్రైవర్, కండక్టర్ ల పై కూడా దాడులు జరిగాయని నివేదికలు సూచించాయి.ఇన్ని అంశాలను కులంకశంగా పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి.యస్. ఆర్టీసీ బస్సులలో ఇక నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేదని తేల్చి చెప్పింది.సగం టికెట్ ధర చెల్లించాల్సిందేనని ముక్తకంఠంతో ఆర్.టి.సి ఉన్నత వర్గాలు చెబుతున్నాయి.




## చనిపోయిన మృతుడి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్!! భూక్య మురళి నాయక్ గారు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 3 మహబూబాబాద్ నియోజకవర్గం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని పోనుగొడు గ్రామంలో అనారోగ్య సమస్యలతో చనిపోయినటువంటి కనుకుల నర్సయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాన్ని కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు అలాగే ఆ కుటుంబంలో మగ దిక్కు కుటుంబ పెద్దను కోల్పోయినటువంటి ఆ మహిళలకు భరోసమిస్తూ వారికి ఏదైనా జాబు వచ్చే విధంగా కృషి చేస్తానని అలాగే వారెవ్వరు అధైర చెందవద్దని కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం నేను ఎప్పుడు వారికి అండదండగా నిలుస్తానని వారికి హామీ ఇచ్చారుఈ పరామర్శ కార్యక్రమంలో గూడూరు మండల నాయకులు జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## నీలాద్రిపురం గ్రామం లో పుట్టా కుమార్ ఎన్నికల ప్రచారం

(జనసముద్రం న్యూస్,ఏలూరు జిల్లా, ఏప్రిల్ 3)ఉంగుటూరు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చెబోతున్న పుట్టా కుమార్ తన ఎన్నికల ప్రచారం నీలాద్రిపురం గ్రామం లో కొనసాగించారు. ప్రజలలోకి వెళ్లిన ఆయన తమ ఓటు హక్కు ప్రాముఖ్యత ఏంటో ప్రచారం చేశారు.ప్రాలోభాలకి లొంగకుండా ఓటు వేస్తే నిజమైన నాయకుడు బయటకి వస్తాడు ఆయన తెలిపారు.



# నవవధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

### పీఏ పల్లి మండలం ఘనపురం గ్రామానికి చెందిన తోటకురి సత్తయ్య(ఎక్స్ సర్పంచ్)



కుమారుడు మరియు పీఏ పల్లి మండలం అంగడిపేట గ్రామాలలో పిడిగం ఆంజనేయులు కుమరుడు వివాహ మహోత్సవ వేడుక కార్యక్రమానికి హాజరై నవ వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, గోవర్ధన్ రెడ్డి , పీఏ పల్లి మండల అధ్యక్షులు ఎల్లయ్య , తెరాసత్యం రెడ్డి ,సతీష్ రెడ్డి , కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన ఎన్నికల సిబ్బంది( ప్రోసైడింగ్, అసిస్టెంట్ ప్రొసైడింగ్) అధికారుల శిక్షణా తరగతులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 3 బుధవారం నాడు, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో గత మూడు రోజులుగా పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రోసైడింగ్, అసిస్టెంట్ ప్రొసైడింగ్ అధికారుల శిక్షణా తరగతులు జరిగాయి,ఈ శిక్షణ తరగతులకు హాజరైన అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా విధులు కేటాయించిన ప్రోసైడింగ్, అసిస్టెంట్ ప్రొసైడింగ్ అధికారులు ఎన్నికలలో కీలక భూమిక పోషించవలసి ఉంటుందని, అందుకోసం పక్కాగా ఎన్నికల నియమ నిబంధనలు, హ్యాండ్ బుక్, ద్వారా మాస్టర్ ట్రైనర్స్ తెలిపిన సూచనల ప్రకారం పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాలని అన్నారు,ఏదైనా సమస్యలు,సందేహాలు, సలహాలు, సూచనల కోసం మాస్టర్ ట్రైనర్స్, పై అధికారులను సంప్రదించాలని తెలిపారు, పోలింగ్ సిబ్బంది అందరు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు.ఈ మూడు రోజుల శిక్షణా తరగతులు ఉదయం, మధ్యాహ్నం ఆరు సెషన్ల వారీగా (2028) మందికి శిక్షణకు కేటాయించగా (1921) హాజరయ్యారని, వివిధ కారణాల వల్ల ( 107) గైర్హాజరైనట్లు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఈవీఎంల పనితీరు పోలింగ్ కేంద్రంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అవసరమైన అన్ని ఏర్పాట్లు గురించి మాస్టర్ ట్రైనర్స్ చే శిక్షణ ఇప్పించడం జరిగిందని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ ప్రవీణ్, రాములు, అప్పారావు, ఎన్నికల విభాగం సిబ్బంది ప్రోసైడింగ్, అసిస్టెంట్ ప్రోసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.



## దేవరకొండ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గారు.

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్ :3దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హజరై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థిని,విద్యార్థుల కోసం "అమ్మ ఆదర్శ పాఠశాల పథకం"ద్వారా పాఠశాలలో ఉన్న పెండింగ్ పనుల కోసం నియోజకవర్గంలోని అన్ని పాఠశాలకు 11 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకొని బంగారు భవిష్యత్తుగా ఎదగాలని గౌరవ ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో చందంపేట మండల జెడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం నాయక్ , నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సీరజ్ ఖాన్, యువజన అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ,మాజీ సర్పంచ్ పున్నా వెంకటేష్ తదితరులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిపిఎం ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి:కల్లూరి మల్లేశం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న గ్రామాల ప్రజలు ఒక తాటిపైకి వచ్చి సిపిఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు.మోటకొండూరు మండల పలు గ్రామాలలో ప్రచారం చేపట్టిన ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యదర్శి బాలగోని జయరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ జీవి పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్లో నాయి బ్రాహ్మణ సంఘ ఆత్మీయ సమావేశం



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.3.సమావేశంలో పాల్గొన్న కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము – మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ , మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ,అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి – నాయి బ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులురాము సమక్షంలో టిడిపిలో చేరిన పలువురు సంఘీయులు – పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన రాముబీసీ సోదరుల దెబ్బకు రానున్న ఎన్నికల్లో జగన్ రెడ్డి, అబద్దాల నాని ఇంటికి వెళ్లడం ఖాయంసమావేశంలో వెనిగండ్ల రాము కామెంట్స్ రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా నాయి బ్రాహ్మణ సోదరులందరూ చంద్రబాబుకు మద్దతుగా నిలిచి టిడిపిను గెలిపించాలి.నాయీ బ్రాహ్మణులతో పాటు బీసీ వర్గాల సంక్షేమమే టీడీపీ ధ్యేయం. నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి టిడిపి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేసింది. నేడు వైసిపి ప్రభుత్వం బీసీలో ఉన్నతికి ఉన్న పథకాలతో పాటు చేతివృత్తిదారుల ప్రోత్సాహకానికి అమలవుతున్న పథకాలన్నీ రద్దు చేసింది.నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉంది . ఆస్కార్ స్థాయిని మించి రాష్ట్రంలో అత్యంత సహజంగా అబద్ధాలు చెప్పే వ్యక్తుల్లో జగన్ రెడ్డి, గుడివాడ ఎమ్మెల్యే ఉన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీల దెబ్బకు జగన్ రెడ్డి, గుడివాడ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లడం ఖాయం. ఇప్పటికే మన దెబ్బకు కారులో నుండి, ఎమ్మెల్యే నేల మీదకు వచ్చి రోడ్లపై తిరుగుతున్నాడు. ఎన్నికల అనంతరం మోకాళ్లపై నిలబడే స్థాయికి దిగజారుతాడు. మన రాష్ట్ర అభివృద్ధి, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ టిడిపికి ఓటు వేసి చంద్రబాబును గెలిపించాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన ప్రతినిధి బాల గురుస్వామి ,పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు , నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు గుండిమడ రాఘవేంద్రరావు ,వికృతి పోతురాజు, దుర్గారావు, గుడివాడ రత్నరావు, దొండపాటి నాగరాజు, చుండి మహేష్ ,చిత్తా బత్తుల సాంబశివరావు,భాను మాస్టర్, పెద్ద సంఖ్యలో సంఘీయులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో" ఎలక్షన్లకు మేము సిద్ధం "అంటున్న వైసిపి... "మేము గుద్దం అంటున్న పిఠాపురం ఓటర్లు

**పిఠాపురంలో డమ్మీ ఈవీఎమ్‌ల కలకలం**

**భారీ మూటలతో పట్టుబడ్డ వైసీపీ ఎన్నికల సామాగ్రిలో ఉన్న ఈవీఎమ్‌లు**

**రవాణా బిల్లులు లేకపోవడంతో సీజ్ చేసిన అధికారులు**

**ఏ నోట విన్నా "లక్ష పైచిలుక మెజార్టీతో" పవన్ కళ్యాణ్ గెలుస్తాడు అంటున్న ఓటర్లు**





అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 3 జన సముద్రం న్యూస్ పిఠాపురం కాకినాడ జిల్లా పిఠాపురంలో ఎన్నికల వేళ డమ్మీ ఈవీఎమ్‌లు కలకలం రేపాయి. పెద్ద ఎత్తున మూటలతో వైసీపీ ఎన్నికల ప్రచార సామాగ్రిలో కలిసి ఇవి ఉండటంతో అధికారులు కంగుతిన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ చేసిన తనిఖీల్లో పిఠాపురం బైపాసు రోడ్డులో వెళుతున్న బలోర వాహనంలో ఇవి పట్టుబడటంతో ఆ వాహనాన్ని సీజ్ చేశారు అధికారులు.పిఠాపురం నియోజకవర్గంలో పవన్ పోటీ చేస్తుండటంతో అందరి దృష్టి పిఠాపురంపైనే ఉంది. ఇక్కడ వైసీపీ పలు ఎత్తుగడలు వేస్తుందన్న ప్రచారం ఉంది. ఈనేపథ్యంలో మంగళవారం రాత్రి భారీ ఎత్తున డమ్మీ ఈవీఎమ్‌లు పట్టుబడటంతో అధికారులు సైతం కంగుతిన్నారు. కాకినాడ నుండి పెద్ద ఎత్తున వైసీపీ ఎన్నికల ప్రచార సామాగ్రిని తుని తరలిస్తుండగా పిఠాపురం బైపాసు రోడ్డు వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు వీటిని పట్టుకున్నారు. భారీ మూటలతో డమ్మి ఈవీఎమ్ లు ఉండటంతో తనిఖీలు చేసిన అధికారులు సైతం నివ్వెరపోవాల్సి వచ్చింది. ఇవి పూర్తిగా ఎలక్ట్రానిక్ డూప్లికేట్ ఈవీఎంలుఅంతేగాక ఇదేవిధంగా కడప జిల్లాలో కొన్ని నియోజకవర్గాలలో నెల్లూరు కొన్ని నియోజకవర్గాలలో ప్రకాశం జిల్లా కొన్ని నియోజకవర్గాలలో ఆంధ్ర రాష్ట్ర మొత్తం మీద వైసిపి ఓడిపోతాము. అన్న స్థానాలలో ఇప్పటికే చాలా చోట్ల ఏసి గొడములోనూ రేషన్ గూడౌన్లలోనూ దింపి ప్రజలకిస్తున్న రేషన్ వెహికల్ లో చాటుమాటున వైసిపి వాళ్లు చేస్తున్నారని అభి యోగాలు వస్తున్నాయికొంతమంది ఎలక్షన్ ఆఫీసర్లు, రెవిన్యూ డిపార్ట్మెంట్, మరియు పోలీస్ శాఖకు ... ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనంఆఫీసర్స్ పట్టించుకోనప్పుడు వేల కోట్లు ప్రజాధనాన్ని ఎలక్షన్ల కోసం వృధా చేయడం దేనికి ఇప్పటికే 13 లక్షల కోట్లు అప్పుల్లో ఉన్న మన ఆంధ్రప్రదేశ్లో ఇంత దిగజారుడు రాజకీయాలకు పాల్పడిన అధికార పార్టీ వాళ్లకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ అధికారులు..ఆంధ్రప్రదేశ్లో సవ్యంగా ఎలక్షన్స్ జరగాలంటే సెంట్రల్ ఎలక్షన్ ఆఫీసర్స్ మరియు మిలిటరీ బలగాలతో ఆంధ్ర రాష్ట్రం ఎలక్షన్స్ జరిపించాలి... లేనియెడల ఎలక్షన్స్ వృధా అంటున్న స్వతంత్ర సమరయోధులు... మరియు మిల్ట్రీ రిటైర్డ్ ఉద్యోగస్తులు.. మరియు రాజకీయ విశ్లేషకులు ...నిరుద్యోగులు రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులు.. చేతులెత్తి దండం పెడుతూ రాష్ట్రపతికి "గౌరవనీయులు ద్రౌపది ముర్ము గారు కి" ఉత్తరాల రూపంలో తెలపవలసింది ఎంతైనా ఉందని. .. భావోద్వేగంతొ చెప్పుకోవడం జరుగుతున్నది,దయచేసి ఆంధ్ర రాష్ట్రాన్ని ఈ ఎలక్షన్లలో రావణ కాష్టగా మార్చవద్దని ప్రజలు కోరుతున్నారు..

# ఇండియా కూటమిని గెలిపించుకుందాం.... మన రాష్ట్రాన్ని, మన దేశాన్ని కాపాడుకుందాం

**కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా "మరో ఝాన్సీ లక్ష్మీబాయి" గోశాల దేవిని.. అధిష్టానం నిర్ణయించింది**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :- ఏప్రిల్ 3 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందు గోల మణి అధ్యక్షతన ఈరోజు ఉదయం 11 గంటలకు రైల్వే కోడూరు సిపిఐ పార్టీ ఆఫీసు నందు సమావేశంజరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోశాల దేవి. సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య హాజరు కావడం జరిగినదిఈ సందర్భంగా రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోసాల దేవి. సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాళ్ళ శాంతయ్యమాట్లాడుతూజిమన రాష్ట్రంలో సామాన్యులు జీవించలేని స్థితి ఏర్పడింది. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలకు హద్దే లేదు. రూ.60 ఉన్న పెట్రోలు రూ.112లకు, రూ.52 ఉన్న డీజిల్ రూ.100కు పైగా పెరిగింది. రూ. 400 ఉన్న గ్యాస్ సిలెండరు రూ.1100లకు పెంచి ప్రజలు నడ్డి విరిసారు అని అన్నారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు వస్తున్న తరుణంలో పెట్రోలు, డీజిల్‌పై రూ.2, గ్యాస్ ధరను రూ.100 తగ్గించి ప్రజలను బిజెపి ప్రభుత్వం మోసం చేస్తున్నాదని అన్నారు. జగన్ ప్రభుత్వం సహకారంతో నరేంద్ర మోడీ మన రాష్ట్రంలోని కృష్ణపట్నం పోర్టును, గంగవరం పోర్టును అదానీ వశం చేకున్నారు. కేంద్రం నిర్మించి ఇవ్వాల్సిన కేంద్రీయ విద్యా సంస్థల నిర్మాణం పూర్తిగా అటకెక్కాయి. విశాఖ నగరంలోని మధురవాడ ఐటీ సెజ్‌లోని రూ.2600 కోట్ల విలువైన 139 ఎకరాల భూమిని ఎకరం రూ.50 లక్షల చొప్పున నామమాత్రపు ధరకు డేటా సెంటర్ పేరుతో అదాని కొట్టేశారు. రాష్ట్ర ప్రజల ఆత్మాభిమానంతో కూడిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు కేంద్రం చేస్తోన్న కుట్రలకు జగన్ ప్రభుత్వం, ప్రతి పక్షం టీడీపీ నుంచి ఎటువంటి ప్రతిఘటన



లేదు అని అన్నారు ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా మార్పు కోసం ఇండియా కూటమి కంకణం కట్టుకుని పని చేస్తోంది. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్ సహా ఇతర ప్రజాస్వామిక పార్టీలు, పౌర ప్రజాసంఘాలతో కలిసి సిపిఐ, సీపీఎం ఇతర వామపక్ష పార్టీలు ఒక కూటమిగా ఎన్నికల బరిలోకి వచ్చాయిఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని అన్ని విధాలా నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వాన్ని, ఇంతకాలం అతనికి అండగా నిలిచి ప్రస్తుతం టీడీపీ, జనసేనల తో జత కట్టిన బీజేపీ కి సరైన గుణపాఠం చెప్పి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు మన రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో గోసాల దేవి అభ్యర్థిని భారీ శాతం ఓట్లతో మెజార్టీగా గెలిపించుకోవాలి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాముఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుకాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు మండల అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ అహ్మద్. సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ. డి హెచ్ పి ఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి మోడీ శివయ్య. సిపిఐ నాయకులు డి ప్రతాపరెడ్డి. కటారి గోపాల్. కాంగ్రెస్ పార్టీ చిట్వేలి మండల అధ్యక్షుడు చల్ల శ్రీనివాసులు.కాంగ్రెస్ పార్టీ.ఓబులవారిపల్లి మండల అధ్యక్షులు హరికృష్ణ రెడ్డి. పెనగలూరు మండల అధ్యక్షుడు వెంగయ్య. రైల్వే కోడూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందం శివకృష్ణ. జిల్లా సెక్రెటరీ బ్రహ్మయ్య. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఆదిలక్ష్మి. పుల్లంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సినిమాల రవి.

# అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న... కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు డిమాండ్**

**పిల్లలు ఆడుకోవడానికి గ్రౌండ్స్ మరియు పార్కింగ్ ప్లేస్... మరియు స్కూల్స్ అండ్ కాలేజీ బస్సులు కూడా రాని.. సందు వీధిలో పర్మిషన్ ఇవ్వడం**

**అటువంటి విద్యాసంస్థల్ని పరిమిషన్స్ బ్లాక్ చేసి విద్యాసంస్థల్ని సీజ్ చేయాలి**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 3 జనసముద్రం న్యూస్ఉమ్మడి కడప జిల్లా లోఅక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య (%+=శోభీ% ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు డిమాండ్ చేశారు జి ఆర్ ఎస్ వై ఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డి ఎం ఓబులేసు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థల యాజమాన్యం అత్యుస్తాహాన్ని ప్రదర్శించి పిఆర్ఓలను పెట్టి విద్యార్థి తల్లిదండ్రుల మభ్యపెట్టి అక్రమంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి అడ్మిషన్లు చేస్తున్నారని వారు తెలిపారు ఎన్టీఆర్ జిల్లా నందిగామ శ్రీ చైతన్య విద్యాసంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు మండుటెండల్లో శ్రీ చైతన్య యాజమాన్యం ధన దాహానికి స్వరూప రాణి వడదెబ్బకు గురై మరణించారని గుర్తు చేశారు అక్షరాలపై లక్షల వ్యాపారం చేయడానికి అక్రమ అడ్మిషన్లకు తెరలేపి ఇటు విద్యార్థి తల్లిదండ్రులను అటు ప్రైవేటు కార్పొరేట్ ఉపాధ్యాయుల శవాల పైన వ్యాపారానికి కారణమవుతున్న విద్యాశాఖ అధికారులు మామూలు వసూళ్ల మత్తులో పడి పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు... తక్షణమే ప్రైవేటు కార్పొరేట్ అక్రమ అడ్మిషన్ల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జాఫర్, రాష్ట్ర నాయకులు యూసఫ్, రవి, పవన్, తరుణ్, హరి, మారుతి, పృధ్వి సురేష్ తదితరులు పాల్గొన్నారు..



# మీ.. లొల్లి సరే మా పింఛన్ సంగతి ఏంటి సారు

**పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు**

**మూడవ తేదీ వచ్చినా ఇంకా అందని పింఛన్**

**సచివాలయాల వద్దకు వెళ్ళిన పింఛను దారులకు నిరాశే మిగిలింది**

జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 3, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.ఏం కొనే పనిలేదు... ఏం తినే పనిలేదు మూడవ తేదీ వచ్చినా మా పింఛన్లు మాకు అందకపాయే మందు గోళీలు కొందామంటే చేతిలో చిల్లి గవ్వ లేకపోయే ఓ పార్టీ నాయకుల్లారా మీ లొల్లి మాని జరా మాకు తొందరగా పింఛన్ ఇప్పించి ఆదుకోండి సారూ అంటూ అధికారులను, పార్టీ నాయకులను వేడుకుంటున్నారు వృద్ధులు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ లను వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఒకటవ తేదీనే కోడి కూయక ముందే వాలంటీర్లు ఇంటికి వెళ్లి అవ్వా తాతలకు పింఛన్ అందించేవారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో వాలంటీర్లు పింఛన్ పంచవద్దు అంటూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడం, సచివాలయ సిబ్బంది సచివాలయ ఉద్యోగులతో పంపిణి చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అనుమతితో కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. మూడవ తేదీ ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు గ్రామ సచివాలయాలలో పింఛన్ తీసుకోవచ్చని ఆదేశాలు జారీ చేసినప్పటికి కారంపూడి మండలంలో ఏ ఒక్క గ్రామంలో కూడా ప్రభుత్వ ఆదేశాలు అమలు కాకా వృద్ధులు, వికలాంగులు, వితంతువు, ఒంటరి మహిళలు పింఛన్ కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి ఇక్కడ కనిపిస్తుంది. ఉదయం పింఛన్ కోసం సచివాలయం వద్దకు వెళ్లిన పింఛన్ దారులకు నిరాశ మిగిలిందని చెప్పవచ్చు. అక్కడ పంచాయతి అధికారులు ఇంకా డబ్బులు రాలేదు సాయంత్రం రమ్మని చెప్పడంతో కొంతమంది అవ్వా తాతలు కంటతడి పెట్టుకుంటూ తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి ఇక్కడ దర్శనం ఇచ్చింది. వాస్తవంగా పేదవర్గాలకు అందించే పింఛన్ల విషయంలో ఎందుకు ఇంత లొల్లి చేస్తున్నారో అర్థంకాని ప్రశ్నగా మిగిలిందని చెప్పవచ్చు. ఒకవైపు టీడీపీ వారు ఖజానా ఖాళీ కావడంతో పేదవర్గాలైన ప్రజలకు పింఛన్ డబ్బులు అందించడంలో ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని టీడీపీ చెప్తుండగా మరోపక్క వైసీపీ ప్రతినెల ఇంటికి వెళ్లి పింఛన్లు అందించే వాలంటీర్ వ్యవస్థ పై ఎన్నికల కమిషన్ కూ టీడీపీ ఫిర్యాదు చేయడంతోనే వాలంటీర్ వ్యవస్థను పింఛన్ పంపిణికి ఎన్నికల కమిషన్ దూరంగా పెట్టిందని దీనితోనే పింఛన్ పంపిణి ఆలస్యం అవుతుందని చెప్తున్నారు. ఏది ఏమైనా మందు బిల్లల కోసం ఇతర చిన్న చిన్న అవసరాల కోసం ఇన్నాళ్లు ఒకటవ తేదీన అందిన పింఛన్ మూడవ తేదీ అయినా చేతికి రాకపోయేసరికి అవ్వా తాతలు పింఛన్ కోసం సచివాలయాల వద్ద పడిగాపులు కాయవలసిన పరిస్థితి నెలకొంది.



# పెన్షన్ పంపిణీ చేస్తున్న ప్రదేశాలను పరిశీలించిన . డి పి ఓ శ్రీనివాస్ విశ్వనాథ్

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా రిపోర్టర్ ఏప్రిల్ 3 ఏలూరు, ఏప్రిల్ 03:జిల్లా కలెక్టర్ వారీ ఆదేశాల మేరకు బుదవారం ఏలూరు రూరల్ మండలం మల్కాపురం సచివాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి టి.శ్రీనివాస్ విశ్వనాథ్ సందర్శించి పెన్షన్ పంపిణీకి సంబంధించి ఏర్పాట్లు పరిశీలించారు.తాగునీటి సౌకర్యం, నీడగా టెంట్ ఏర్పాటు , కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు, వో అర్ ఎస్ప్యాకెట్లతో మినీ వైద్య శిబిరం ఏర్పాటు ను పరిశీలించారు.పింఛనుదారులకు సహకరించేందుకు అనుసంధాన వ్యక్తిని నియమించినట్లు అయన తెలిపారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు.25 మందిలో మొత్తం 362 మంది పెన్షనర్లు గాను వారిలో 25 మంది మంచాన పడినట్లు గుర్తించామన్నారు. వారికి ఇంటి వద్దే పెన్షన్ పంపిణీకి ప్రత్యేక వ్యక్తిని ఏర్పాటుచేశామన్నారు.పెన్షన్ పంపిణీకి 06 గురు సిబ్బందికి ఫంక్షన్‌లకు లాగిన్‌లు ఇవ్వబడ్డాయాన్నారు. పెన్షన్ పంపిణీకి సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉన్నారన్నారు.



# చర్చి ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పిన్నెల్లి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం.మండలంలోని రాయవరం గ్రామంలో క్రీస్తు కృపా లూథరన్ దేవాలయం చర్చ్ ప్రతిష్ట మహొాత్సవం బుధవారం జరిగింది. ఈ ప్రతిష్ఠా మహోత్సవంలో పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి చర్చి ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా సంకల్ప యాత్రలో ఏలూరు ఉమ్మడి కుటుంబ అభ్యర్థి. పడేటి చంటి

**26 వ డివిజన్ శనివారపు పేటలో ఉమ్మడి కూటమి అభ్యర్థి శ్రీ బడేటి చంటి గారి ఆధ్వర్యంలో ప్రజా సంకల్ప యాత్ర**

**ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ శ్రీ రెడ్డి అప్పల నాయుడు గారి ఆదేశాల మేరకు సంకల్ప యాత్రలో పాల్గొంటున్న ఏలూరు నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు**



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 3 రాష్ట్రంలో అరాచక వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపే బటన్ నొక్కేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏలూరు అసెంబ్లీ టిడిపి, జనసేన, బీజేపి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పేర్కొన్నారు.. ఏలూరు 26వ డివిజన్ న్యూ అశోక్ నగర్‌లో బుధవారం నిర్వహించిన ప్రజా సంకల్పయాత్రలో ఆయన పాల్గొన్నారు.. ప్రతి ఇంటికి వెళ్ళి టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు.. కూటమిని ఎన్నుకోవాల్సిన ఆవశ్యతను తెలియజెప్పారు.. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ పోలింగ్ తేదీ ఎప్పుడు వస్తుందా.. ఎప్పుడు వైసిపి కబంధహస్తాల నుంచి బయటపడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.. సొంత కుటుంబానికే నష్టం చేకూర్చిన సైకో జగన్ రాష్ట్రానికి ఏ విధంగా మేలు చేస్తారన్న చర్చ ప్రజల్లో మొదలైందన్నారు.. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి డాక్టర్ సునీత, వైఎస్ షర్మిళ అడిగిన ప్రశ్నలకు సీఎం జగన్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.. అంతే కాకుండా ఈ హత్యపై చర్చించేందుకు డాక్టర్ సునీత చేసిన సవాల్‌ను కూడా ఆయన స్వీకరించాలన్నారు.. గత ఎన్నికల ముందు జగన్ చెప్పిన మాయమాటలు నమ్మి జనం మోసపోయారని, అయితే ఇప్పుడు వాస్తవాలు ఒకటొకటి బయట పడుతుండడంతో జగన్ నిజస్వరూపం ప్రజలకు అర్థమవుతుందన్నారు.. రానున్న ఎన్నికల్లో అధికార వైసిపికి ప్రజలంతా ఓటుతో బుద్ధిచెప్పాలని, ప్రజాసంక్షేమాన్ని కాంక్షించే కూటమికి విజయం చేకూర్చిపెట్టాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ ఏలూరు నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్,జనసేన క్లస్టర్ ఇంచార్జీ సుందరనీడి వెంకట దుర్గా ప్రసాద్, జనసేన నాయకులు దోనేపూడి లోవరాజు,సరిది రాజేష్, అల్లు సాయి చరణ్,ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, కూనిశెట్టి మురళి,కొనికి మహేష్,రెడ్డి గౌరీ శంకర్,జనసేన రవి,కురెళ్ళ భాస్కర్, మేకా సాయి, శ్రీరామ్, సాయిరామ్ సింగ్, ఎమ్.డి.సురేష్, వెంకట రమణ వీర మహిళలు కావూరి వాణిశ్రీ,గుదే నాగమణి తెలుగుదేశంపార్టీ క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి వాసు డివిజన్ ఇంచార్జ్ చేకూరి గణేష్, లంకపల్లి మాణిక్యాలరావు, సోమిశెట్టి రాము, తాకాసి శ్రీనివాస్ మరియు టీడీపీ నాయకులు, జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు..

# ఏపీ ఎండిసీ లో...,అవినీతి కి పాల్పడుతున్న

# "అసిస్టెంట్ మేనేజర్ హెచ్ఆర్డి నారాయణ రెడ్డి ని" తక్షణం సస్పెండ్ చేయాలి

**సీఐటీయూ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్. చంద్రశేఖర్ డిమాండ్**

**ఏపీఎండీసీ సంస్థ మంగంపేట బ్రాంచ్ నందు అసిస్టెంట్ మేనేజర్ హెచ్ ఆర్ డి గా విధులు నిర్వర్తిస్తున్న "నారాయణ రెడ్డి" అవినీతి పరాకాష్టకు చేరిందని**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :- ఏప్రిల్ 3 జనసముద్రం న్యూస్ సీఐటీయూ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ బుధవారం విలేకరులకు ఓ పత్రిక ప్రకటనలో ఆరోపించారు .అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం మంగంపేట పంచాయతీ ఏపీఎండీసీలో జరుగుతున్న అవినీతి తిమింగలం హెచ్ ఆర్ డి నారాయణ రెడ్డి సర్వీస్ రిజిస్టర్ నందు సంతకాలు పెట్టకుండా అసిస్టెంట్ మేనేజర్ హెచ్ ఆర్ డి గారికి సంబందించిన వ్యక్తులు సెలవు కాగితం పెట్టినా సర్వీస్ రిజిస్టర్ నందు నమోదు చేయకుండా నెల అటెండెన్స్ పూర్తి గా వేయటం వలన ఆ ఉద్యోగులు సరిగా విధులకు హాజరు కాకుండా ఎప్పుడూ సెలవులపైన ఉంటున్నారు ఈ విషయం తెలుసుకున్న సిపిఓ గారు సర్వీస్ రిజిస్టర్ పరిశీలించగా ఆయన కొన్ని కొన్ని నెలలుగా, సంవత్సరాలు గా సంతకాలు పెట్టలేదని తెలిసినది, ఈ విషయం యూనియన్ గా సిపిఓ గారిని అడగగా సంతకాలు పెట్టలేదనేది వాస్తవం అని ఆయన తెలిపారు, దీనిపైన విచారణ చేసి బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్స్, వారి సెక్షన్ అలాట్మెంట్, జీతముల హాజరు విచారణ జరిపి చర్యలు తీసుకోవలెన. చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గారు కలెక్టర్ ఆఫీస్ కు కానీ బయటకు కానీ వెళితే హాఫ్ డే సెలవు కాగితం పెట్టి వెళ్ళిపోతారు, ఒక వేల సిపిఓ గారు సాయంత్రం ఐదు గంటలలోపు వస్తే లీవ్ వేసుకుంటారు లేకుంటే అతనికి అతనే హాజరు మంజూరు చేసుకుని సంస్థ ను నాశనం చేస్తున్నార. సిపిఓ గారు మెడికల్ బిల్లులు చూసుకోమని అసిస్టెంట్ మేనేజర్ హెచ్ఆర్ డి గారికి ఆర్డర్ ఇస్తే ఆయన వారి సతీమణి కి హాస్పిటల్ లో చూపించకుండా బిల్లులు మంజూరు చేసుకున్నారు, ఇదే విధంగా ఇంక కొంత మంది కార్మికులకు ఆశ చూపించి వారి కార్డ్స్ ఇప్పించుకుని లక్షల్లో డబ్బులు మెడికల్ ఇన్సూరెన్స్ వారి ద్వారా వసూలు చేశారు ఇవి ఆధారాలు ఉన్నాయి. గతంలో సిపిఓ గా ఉన్న కేదార్ నాథ్ రెడ్డి గారు ఓ జనరల్ ఏసీ లు తెప్పించారు, ఆయన సిపిఓ గా వెళ్ళిపోయిన తరువాత ఓ జనరల్ ఏసీ లను కొంతమంది ఇండ్లకు చేరవేసి అవి పాడై పోయాయాని తప్పుడు నివేదిక ఇవ్వటం జరిగినది, ఇది సంస్థ కు నష్టం చేకూర్చడం కనుక పాత ఏసీ లు ఎన్ని ఉన్నవి కొత్త ఏసీ లు ఎన్ని ఉన్నవి విచారణ చేస్తే నిజం బయటకు వస్తుంది. మంగంపేట బ్రాంచ్ లో టెండర్లు వేస్తే అతనికి ముందు గానే తెలుస్తుంది కనుక అధికారాన్ని అడ్డుపెట్టుకుని అతని బినామీలను రప్పించి టెండర్లు వేయిస్తూ అధికార దుర్వియోగానికి పాల్పడుతున్నార6. ఒక పర్మినెంట్ ఉద్యోగి పెటర్నిటీ సెలవు మంజూరు చేసుకుని వెళితే అతను వచ్చిన తరువాత హాజరు మంజూరు చేయకుండా, అతనికి చెప్పకుండా ఎర్నెడ్ సెలవులు %ఎఫ్% చేయడం జరిగినది ఇది కాండక్ట్ రూల్స్ కి వ్యతిరేకం ఈ విషయాలను పై ఆఫీసర్స్ కి ఆ ఉద్యోగి కంప్లైంట్ చేసినా చర్యలు మాత్రం తీసుకోలేదు, సిపిఓ గారు చెప్పినా హాజరు మంజూరు చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఇదే విధంగా మహిళా ఉద్యోగి మెటర్నిటీ సెలవు విషయం లో కూడా చేసారు ఆమెకు సుమారు 3 నెలలు జీతం రావలసి ఉన్నా కూడా ఇబ్బంది పెట్టి కార్మికులను బాగా హింసిస్తున్నారుకార్మికులు ఇబ్బంది పడి అతని వద్దకు వెళితే వారిని మందు, డబ్బు అడగటం జరుగుతుందని కార్మికులు మాకు చెబితే సిపిఓ గారికి కూడా కంప్లైంట్ చేయడం జరిగినది కార్మికులను ఇతను అప్పు అడుగుతారు, అప్పు ఇస్తే లేట్ గా ఫింగర్ పెట్టినా, మూడు గంటలు పర్మిషన్స్ పెట్టినా ఎన్ని రోజులైనా ఇస్తారు అదే అప్పు ఇవ్వమని చెబితే వారిని చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇవే కాదు ఇతను చేస్తున్న పనులు ఇంకా అనేకం ఉన్నాయి వెంటనే సంస్థ కు నష్టం మరియు చెడ్డపేరు తీసుకుని వస్తున్న అసిస్టెంట్ మేనేజర్ హెచ్ఆర్డి నారాయణ రెడ్డి ని సస్పెండ్ చేసి విచారణ జరపాలని కోరుచున్నాము. లేని యెడల కార్మికులను, కార్మిక సంఘాలను కలుపుకుని జిల్లా వ్యాప్తంగా మరియు ఏపీఎండీసీ ఆఫీస్ ముందు ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు.

# 8రోజు ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం

**-27వ వార్డులో నిర్వహించిన గడపగడపకు ప్రచారంలో.... వీధి వీధినా ఘన స్వాగతం పలికిన ప్రజానీకం**

**-సీఎం జగన్ పాలనతోనే సంక్షేమం సాధ్యమైంది**

**-ఇంటింటికి మంచి చేశామని....ప్రతి గ్రామానికి మంచి చేశామని.. ఆ మంచిని ప్రతి గడపకు వివరించి ఓట్లు అడుగుతున్నాం**

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్ 3.గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే కొడాలి ఎన్నికల ప్రచారం 8 రోజుకు చేరుకుంది . 27వ వార్డు బేతవోలులో ఎమ్మెల్యే కొడాలి నాని నిర్వహించిన గడపగడపకు ప్రచారంలో, వీధి వీధినా ప్రజల ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలినానికు బేతవోలు సెంటర్లో వైఎస్ఆర్సిపి శ్రేణులు , ప్రజానీకం గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా వార్డు ప్రజలు నిర్వహించిన సర్వమత ప్రార్ధనల్లో ఎమ్మెల్యే నాని పాల్గొన్నారు.వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నానీకు పూల వర్షాలు..గజమాలలతో స్థానికులు తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. వార్డులోని దేవాలయాల్లో ఎమ్మెల్యే నాని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నానిను తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్నారు. వీధి వీధినా పూల మాలలు, శాలువాలతో ఎమ్మెల్యే నానీకు ప్రజానీకం స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా తమకు పెన్షన్ నగదు అందలేదని పలువురు వృద్ధులు ఎమ్మెల్యే నాని వద్ద వాపోగా.... ప్రతి ఒక్కరికి పెన్షన్ నగదు అందుతుందని, రెండు నెలలు ఆగితే వైసీపీ ప్రభుత్వంలో తిరిగి ఇంటి వద్దకే పెన్షన్ నగదు అందించేలా చర్యలు తీసుకుంటామని తనను కలిసిన వృద్ధులతో, ఎమ్మెల్యే నాని అన్నారు.పలు ప్రాంతాల్లో అబివాదాలు చేస్తున్న చిన్నారులతో ఎమ్మెల్యే కొడాలి నాని ముచ్చటించారు. పర్యటనలో భాగంగా వార్డులోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నాని ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ ఇంటింటికి మంచి చేశామని, ప్రతి గ్రామానికి మంచి చేశామని.. ఆ మంచిని ప్రతి గడపకు వివరించి ఓట్లు అడుగుతున్నామని తెలిపారు. అధికారం కోసం గుంపులుగా తోడేళ్లుగా జెండాలు జత కట్టి అబద్ధాలతో వస్తున్నా ప్రతిపక్ష కూటమికి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని ఆయన అన్నారు.మేము మంచి చేయకపోతే ఇంతమంది కలిసి మాపై పోటీ చేస్తారా?. 10 శాతం హామీలు కూడా నెరవేర్చలేని చంద్రబాబు మా ముందు నిలబడగలరా అని కొడాలి నాని ప్రశ్నించారు. విపక్షాల పొత్తులు చూసి ఎవరూ భయపడటం లేదని, అర్హతే ప్రామాణికంగా , ఎటువంటి లంచాలు లేకుండా నేరుగా అదుపుతున్న ప్రభుత్వ సహాయం పై రాష్ట్రంలోని పేద వర్గాలు ఎంతో సంతృప్తిగా ఉన్నాయని..... రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ ప్రభుత్వానికి మద్దతు తెలిపేందుకు కులమత వర్గాలకు అతీతంగా ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే నాని పేర్కొన్నారు.ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, జడ్పిటిసిలు గోళ్ళ రామకృష్ణ ,కందుల దుర్గా కుమారి,ఎంపీపీలు పెయ్యల ఆదాం,గద్దె పుష్పరాణి,కొడాలి సురేష్, వైస్ ఎంపీపీలు బొట్టు నాగలక్ష్మి,పూడి సుధాకర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ,ఉపాధ్యక్షుడు అలిబెగ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, బిసి సెల్ అధ్యక్షుడు నైనవరపు శేషు బాబు, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు డోక్కు రాంబాబు, యువత రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం,ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేండా చంద్రాపాల్,




వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు తులిమిల్లి యషయ్య,వికలాంగుల విభాగ రీజినల్ కో ఆర్డినేటర్ దొండపాటి మదుకిరణ్, మహిళా విభాగ అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ నగుళ్ల సత్యనారాయణ,27వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజవాడ రామ్ ప్రసాద్, ముదవ వెంకట రమణ, మాజీ కౌన్సిలర్ బెజవాడ నాగలక్ష్మి, వీరిశెట్టి నరసింహారావు, పత్తిపాటి అశోక్, తోకల రాంబాబు, పత్తిపాటి ఆనంద వరలక్ష్మి, బెజవాడ సుబ్రహ్మణ్యం, వీరంకి ప్రకాశరావు, పడమట పెద్దిరాజు, పడమట సురేష్, శొంఠీ ఉమామహేశ్వరరావు, శొంఠీ బైరాగి, పసుపులేటి నరేష్, బోయిన పాపారావు, పండూరి కిరణ్, బోయిన బోసు, బెజవాడ సూర్యనారాయణ.నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి సైమన్, చుండురి శేఖర్, అగస్త్యరాజు కృష్ణమోహన్, కొంకితల ఆంజనేయ ప్రసాద్,రమణ కుమార్, కృష్ణ కిషోర్ ,రావులకొల్లు సుబ్రమణ్యం, రావుల కొల్లు నాగమల్లేశ్వర రావు, తోటా శివాజీ,షేక్ సయ్యద్,కట్టా రాంబాబు, కే.రవీ ,వీరిశెట్టి నరసింహారావు, జోగా నాగేశ్వరరావు,వెంపల అప్పారావు,మండాది శ్రీను, పర్వతనేని ఆనంద్,అడపా పండు , పంచకర్ల వెంకట్, మహమ్మద్ ఖాసిం అబూ, అబ్దుల్ రజాక్,వడ్లాని సుధాకర్, జ్యోతుల శ్రీను,జ్యోతుల సత్యవేణి, మూడేడ్ల ఉమా,దారం నరసింహారావు, మొంద్రు వెంకటేశ్వరరావు, జోగా సూర్య ప్రకాష్,జోగా కిషోర్, సింగిరెడ్డి గాగారిన్, వంగపండు బ్రహ్మాజీ,లోయ వరాలు, మాదాసు వెంకటలక్ష్మి,లోయ రాజేష్,రిటైర్డ్ సిఐ పి.వెంకట్రావు, నల్లమోతు జగదీష్, స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పవన్, కలపాలకిరణ్, గానుగుల ఆనందమురళి, చందరాల హరి రాంబాబు, తోట రాజేష్, గుదే రవి, మూడేడ్ల రామారావు,డాక్టర్ ఆర్కె, తోట సాయి, జ్యోతుల మణికంఠ,జూనియర్ జమదగ్ని,జిల్లా యూత్ కార్యదర్శి పాపిసెట్టి ప్రసాద్, నిరుడు ప్రసాద్,బొండాల శ్రీను, అసిలేటి అర్జునరావు, గంటా శ్రీను, ఘంటా సురేష్, కొత్తూరి లక్ష్మీనారాయణ,అల్లం రామ్మోహన్రావు, అడబాల అప్పారావు,దుడ్డు చిన్నా,గొల్ల సోమేశ్వరరావు, జహృద్దిన్, ఖాదర్ బేగ్, సత్తిరెడ్డి, గంటా చంద్రశేఖర్,రజాక్ భాష,పెద్ది రమణ,పిడుగు శ్రీను, చౌటపల్లి కళ్యాణ్, వినోద్, పొట్లూరి మురళి, మామిళ్ల ఎలీషా,%ఎజం% శ్యామ్ కుమార్, నందూరి ఉమా శంకర్,కలపాల నాగులు,గొకరకొండ హరినాద్,పుల్లేటికుర్తి కృష్ణ,దుగ్గిరాల శేషు,నల్లూరి శ్రీనివాసరావు, జాగా కిషోర్, తాళ్లూరి ప్రశాంత్,కొండపల్లి కుమార్ రెడ్డి,పప్పు యాదవ్, వంగపండు బ్రహ్మాజీ, తోటా నాగరాజు, కందుల నాగరాజు, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పిల్లి బెనర్జీ, కొండపల్లి కుమార్ రెడ్డి,సర్దార్ బెగ్, కంచర్ల జగన్,రవి స్వీట్స్ మోహన్, కాకుల విష్ణు,ఎండి యాకూబ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ అబ్దుల్ రహిం, ఎండి సాలెహా,కొండపల్లి శ్రీనివాసరెడ్డి, క్రేన్ బాబి,కంచర్ల జగన్, దేవరపల్లి కోటి, లోయ కన్నా,యార్లగడ్డ సత్యభుషన్, కోటప్రోలు నాగు, కర్రే నాని, సాల్ట్ బాబ్జి,జొన్నలగడ్డ అజయ్,బెజ్జం సువర్ణ బాబు,పసలాది శేఖర్, దోమ రఘు,మచ్చా పద్మ, రేమల్లి దాస్ కుమార్,కుంభం నాగమణి,దారం కాంచన కుమారి, శేషం నిర్మల , కొండా నాగమయ్య,గిరి బాబాయ్ ,పాలడుగు రామ్ ప్రసాద్, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు,గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, , గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# అంటగాగిన అధికారులపై పడినవేటు

**అంతా మా జగన్ అనుకున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల మీద పడిన వేటు**

**ఈసీ ఆదేశాలతో ఏపీలో ఐదుగురు ఐపీఎస్ , ఐజి లపై వేటు .**



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 3, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల గురించి మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ... ఇప్పటికైనా గవర్నమెంట్ ఉద్యోగస్తులారా కళ్ళు తెరవండి, జగన్ రెడ్డి రాజ్యాంగం కాకుండా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఫాలో అయ్యి మీరు విధులు నిర్వర్తించాలన్నారు .జగన్మోహన్ రెడ్డి ఈరోజు ముఖ్యమంత్రి రేపు మాజీ ముఖ్య మంత్రి అవుతాడు.. అందుకని మీరు ఎవరు కూడా అతను ఆదేశాల ప్రకారం కాకుండా ఎన్నికల కమిషనర్ పరిధిలో మీ విధులు నిర్వహించి మీ పదవులకి వన్నె తీసుకొని రావాల్సిందిగా కోరుతున్నానన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని నమ్ముకొని ఇప్పటికే పెద్ద పెద్ద పదవుల్లో ఉన్నవాళ్లు ఇబ్బందులు పాలయ్యారు, జైలు పాలు అయ్యారు. కావున దయచేసి మీరు అటువంటి తప్పులు చేయమాకండి. నిస్పక్షపాతంగా డ్యూటీ చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగం కాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కోసం కృషి చేస్తారని అన్నారు.కొంతమంది అధికారులు ఎవరైతే ఉన్నారో ఇప్పుడైనా మేల్కోండి, రాష్ట్ర ప్రజలకు మీ మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరూ నిస్పక్షపాతంగా పనిచేసి ఎవరికి కుమ్ము కాయకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ప్రభుత్వ ఉద్యోగస్తుల్ని కోరారు.



# కార్యకర్తలకు సమాచారం ఇవ్వని మండల అధ్యక్షులు చింతూరు బిజెపి మండల అధ్యక్షులను మార్చకపోతే? పార్టీ కార్యకలాపాలకు దూరం

జన సముద్రం న్యూస్ చింతూరు ఏప్రిల్ 03:చింతూరు మండలం, చట్టి పంచాయితీ, వీరాపురం గ్రామంలో చింతూరు మండల ముఖ్య నాయకులు సమావేశం జరిపారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మోసం. నరేష్ మాట్లాడుతూ చింతూరు మండల భాజపా అధ్యక్షులుగా చెలామణి అవుతున్న దాసరి. చిట్టిబాబు ( వెంకట సూర్య రమణారెడ్డి )మండల కమిటీ ఎన్ని జరగకుండా, ఎవరు ప్రత్తిపాదించకుండా ఎలా మండల అధ్యక్షులు అవుతారు. క్రియశీల సభ్యత్వం లేకుండా మండల అధ్యక్షులు ఎలా అవుతారు అని ఎన్నిసార్లు కూడా జిల్లా అధ్యక్షులకు చెప్పిన పార్టీ అధిష్టానం కూడా తెలియజేసిన కూడా ఎటువంటి మార్పు లేదు పార్టీ కార్యకలాపాలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పార్టీ కార్యకలాపాలు చేస్తున్నారు. ఇటువంటి అధ్యక్షులు మాకు వద్దు. ఇకనైనా పార్టీ పెద్దలు ఆలోచించకపోతే మేము పార్టీ కార్యాకలపలకు పాల్గొనము అని అన్నారు.ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంజం. సత్యనారాయణమ్మ, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకురాలు బట్ట. సుప్రజ, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుర్రం అశోక్ కుమార్ దొర, బొక్కిలి. కన్నమ్మ, గడిగి. ముకేష్, మోసం. రామయ్య, బొడ్డు. రాజయ్య,మోసం. చెంచయ్య, మోసం.రామయ్య, కుంజా. మల్లయ్య, మోసం. సీతయ్య, తుర్రం.భరత్ రాయపాటి. శాంతరావు, రవ్వ. మల్లేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డ నిధి ద్వారా మహిళలకు ఎంతో మేలు జ్యోతుల లక్ష్మీదేవి

గోకవరం జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 3గోకవరం మండలం వీర్లంక పల్లి, బాబాజీ పేట గ్రామాలలో జ్యోతుల లక్ష్మీదేవి ఆమె తనయుడు అనీష్ నెహ్రూ చేపట్టిన టిడిపి ప్రచారం ఎనిమిదవ రోజు జోరుగా సాగింది. వారు ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుపై ఓటువేసి తిరుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి జనసేన ప్రవేశపెట్టిన ఉమ్మడి మేనిఫెస్టో ప్రజలందరికీ ఎంతో మేలని 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు 59 సంవత్సరాలు వచ్చేవరకు నెలకు 1500 రూపాయలు చొప్పున అందించబడునని ఆమె తెలిపారు. 18 సంవత్సరాల లోపు ఉన్న చదువుకున్న పిల్లలకు తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున అందుతుందని ఆమె తెలిపారు. 60 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి పెన్షన్ అందుతుందని ఆమె తెలిపారు.ఈ విధంగా అన్ని వర్గాల వారికి మేలు చేసే విధంగా టిడిపి జనసేన మేనిఫెస్టో ఉందని ఆమె అన్నారు. నెహ్రూను నెగ్గించుకుంటే జగ్గంపేట నియోజకవర్గం లో చిరస్థాయిగా నిలిచిపోయే అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. వీటితోపాటుగా అన్నదాత పథకం, యువగళం ద్వారా నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# వివాహ వేడుకలు పాల్గొన్న బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాల శ్రీను

కామేపల్లి మండలం జనసముద్రం ఏప్రిల్ 3:బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ బుధవారం వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఖమ్మం జిల్లా కామేపల్లి మద్దులపల్లి గ్రామానికి చెందిన నిమ్మల సైదులు ప్రమీల ద్వితీయ కుమార్తె సంధ్య.వేణుగోపాల్ వివాహానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ హాజరై నూతన ఆశీర్వదించారు.గ్రామంలో మహిళలు.బంధువులు స్నేహితులు. ఆశీర్వదించారు

## మాచర్ల యంఆర్ఓ ఆఫీసులో ఎన్నికల రిటర్నింగ్ అధికారి తో జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్







కాకతీయ న్యూస్, ఏప్రిల్ 3,

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.

పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం లో జెసి శ్యాంప్రసాద్ తో బుధవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలోతహశీల్దార్లుకూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... నియోజకవర్గం లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక గ్రామాలను గుర్తించి తగిన చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. అలాగే 85సం.లు వయస్సు పైబడిన వారికి , కదలలేని స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి దగ్గర నుండే ఓటు వేసే హక్కును కల్పించామని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని అన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ యొక్క ఓటుహక్కు ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**పింఛన్లు గురించి వివరిస్తూ...**

పింఛన్లు ఇచ్చే కార్యక్రమాన్ని బుధవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. అలాగే ఫించన్ కోసం ఎవరు కూడా తొందర పడొద్దు అని, ప్రతి ఒక్కరికీ సచివాలయ సిబ్బంది ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్వరలో మాచర్ల పట్టణంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## మత్స్య కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేసిన బూడిద శ్రీనివాస్ యాదవ్

జనసముద్రంన్యూస్ , ఏప్రిల్ 3,

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం:

మాచర్ల మండలంలోని వి.పి సౌత్ గ్రామంలో డౌన్ మార్కెట్ సెంటర్లో మత్సకార్మికుడు చొక్కా మల్లయ్య అనారోగ్యం కారణం చేత బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి, పరామర్శించి, కుటుంబ ఖర్చుల నిమిత్తం 10000/-రూపాయలు ఆర్థిక సహాయం చేసిన లిమాచర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ చైర్మన్ బూడిద సైదులు, మత్సకార్మికుల ప్రెసిడెంట్ కారే ముసలయ్య, వైస్ ప్రెసిడెంట్ ఆనంద్, కొండయ్య , శ్రీను, అప్పలరాజు, పాల్గొన్నారు.



## టిడిపిని వీడి 30 కుటుంబాలు వైసీపీలో చేరిక





జనసముద్రంన్యూస్, మాచర్ల. ఏప్రిల్ 03.

మాచర్ల నియోజకవర్గం,

మాచర్ల మండలంలోని పెద్దఅనుపు కాలనీ మరియు చెంచు కాలనీ కి చెందిన 30కుటుంబాలు టీడీపీ పార్టీని వీడి వైసీపీలోకి చేరారు, వారికి కండువా కప్పి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో బూడిద శ్రీనివాస్ యాదవ్, మరియు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జాతి భవితకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి :

## డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ పిలుపు





జనసముద్రం న్యూస్,గాంధారి,ఏప్రిల్ 03:

కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో “ఉగాది కొత్త సంవత్సర 2024 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు. తెనుCగు రాష్ట్రాలకు ఉగాది నుండి కొత్త సంవత్సరం మొదలౌతుంది.ఉగాది పండుగను పురస్కరిం చుకొని ముదిరాజ్ జాతి బంధువులంద రూ పెద్దమ్మ కుంకుమబీ కాళ్ళపారని పసుపు తో కూడిన జెండాను ఎగురవేయాలని కోరారు. సామూహిక పచ్చడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించా లని కోరారు. తెలంగాణ ముదిరాజ్, గవర్నమెంట్ ఉద్యోగులు అసోసియేషన్ప్రతినిధులు,ముదిరాజ్సంఘం నాయకులతో కలిసి సిలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి పౌరులు తెలంగాణ ప్రాంత ని ప్రజల కోసం ధన,మన, ప్రాణాలు అర్పించి,త్యాగాలు చేసిన ముదిరాజ్ వీరుల చరిత్రను సభ్య సమాజానికి,క్యాలెండర్ ఆవిష్కరణ ద్వారా అందించడం జరిగిందన్నారు. పేద ప్రజల కోసం కృషి చేసిన..జాతి బిడ్డల త్యాగాలు చరిత్ర పుటలలో నిలపడానికి ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పని చేస్తుందనివివరించారు. ప్రతీ ముదిరాజ్ యువకునికి అండ్ ప్రభుత్వ ఉద్యోగికి ముదిరాజ్ జాతి గౌరవాన్ని పెపొందించ డానికి ఈ 2024 క్యాలెండర్ అద్దం పడుతుందన్నారు, క్యాలెండర్ ను తన జీవిత కాలం పాటు ఇంటిలో భద్రపరచు కోవలని సూచించారు. ఈ కాలమానంలో ఎలాంటి ప్రకటనలకు తావు లేకుండా ముదిరాజ్ జాతి బిడ్డల త్యాగాలను , పెద్దమ్మ తల్లి జాతి దేవతగా, బోనాల పండుగ సంస్కృతిని, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ,కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ పండగ సాయన్న , కేవల్ కిషన్ ముదిరాజ్, పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ త్యాగాలకు నిదర్శంగా రూపొందిం చినట్లు జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ మహాసభ,ఉపాధ్యక్షులు తూర్పు రాజు ముదిరాజ్ గాంధారి మండల ముదిరాజ్ అధ్యక్షులు రాజులు ముదిరాజ్, గాంధారి సంఘం అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, జిల్లా నాయకులు సంగని బాలయ్య ముదిరాజ్,మండల నాయకుడు లైన్ రమేష్ ముదిరాజ్, సంఘని బాబా ముదిరాజ్ తిమ్మాపూర్ రవి ముదిరాజ్, తిప్పారం నాగరాజు ముదిరాజ్ మరియు వివిధ రంగాలలోపనిచేస్తున్నటువంటిగవర్నమెంట్ ఉద్యోగులు, సంఘా నాయకులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న మండల పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులు







జనసముద్రంన్యూస్,ఆత్మకూరు,ఏప్రిల్ 3:

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం ఆత్మకూరు మండల కేంద్రమునందు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు బాలాజీ అన్నగారి చేతుల మీదుగా మండల నాయకుల ఆధ్వర్యంలో గొరిదిండ్ల గ్రామానికి చెందిన హరిజన శ్రీనివాసులు హరిజన నాగేంద్ర హరిజన నాగన్న కుర్లపల్లి గ్రామానికి చెందిన కురుబ బాలకృష్ణ పి యాలేరు గ్రామానికి చెందిన అవిలిగొండ కురుబ శ్రీనివాసులు రంగంపేట గ్రామమునందు మండల శివారెడ్డి ఆత్మకూరు గ్రామానికి చెందిన బిల్లే ఉజ్జినప్ప బిల్లే సరిత బిల్లే నారాయణప్ప పల్లె హరీష్ కుమార్ చిట్రా ఓబుళపతి చేజాల హరి తదితర వైసిపి నాయకులు నిన్నటి దినం ప్రలోభాలకు గురిచేసి వైసీపీ కండువాను కప్పిన ఆత్మకూరు గ్రామ మంగళ రామకృష్ణ గారు తిరిగి ఈరోజు తెలుగుదేశం పార్టీ కండువా ధరించడం జరిగింది స్థానిక శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు వారి కుటుంబ సభ్యులు వారి గెలుపు కోసం కష్టపడిన నాయకులను కార్యకర్తలను గాలికి వదిలేసి నియోజకవర్గం అభివృద్ధిని శూన్యం చేసి వీరి అక్రమ సంపాదన ధ్యేయంగా శాండ్ మాఫియా ఇసుక దోపిడీ భూ దందాలతో వారి ఆస్తులను వేలకోట్ల రూపాయలకు పెంచుకొని వారు పోటీ చేసిన సమయంలో వారికి డబ్బులు లేని సమయంలో చందాలు వేసుకున్న ఎన్నారై ఇతర ధనికుల దగ్గర వసూలు చేసి గెలుపు కోసం కంకణం కట్టుకొని పనిచేసిన వారిపై అనుసరిస్తున్న అరాచక విధానాలు నచ్చక గతంలో ప్రకాష్ రెడ్డి గెలుపు కోసం ఎంతగానో కష్టపడిన వీరు నియోజకవర్గం గ్రామాలు పల్లెలు కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం తెలుగుదేశం పార్టీతోనే పరిటాల సునీతమ్మ గారితోనే సాధ్యమని గత తెలుగుదేశం పార్టీలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈరోజు మూ కుమ్మడిగా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు

## క్రీడలతోనే స్నేహాభావం వెల్లివిరుస్తుంది

**- క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం**

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి**



కామేపల్లి, జనసముద్రం ఏప్రిల్ 3:

క్రీడలతోనే స్నేహాభావం వెల్లి విరుస్తుందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పొన్నెకల్ గ్రామంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ యూత్, బోడేపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగు మండలాల క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికొల్లాసాన్ని కలిగిస్తాయని, యువత ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను ఎంచుకొని అందులో నైపుణ్యం ప్రదర్శించాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములు సర్వ సాధారణమని క్రీడలతో స్నేహస్నేహాభావం పెంపొందుతుందని అన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, కామేపల్లి సొసైటీ చైర్మన్ జి. రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, దమ్మలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మాలోత్ సరీరాంనాయక్, మాజీ సర్పంచ్ మాలోత్ మున్నా నాయక్, నల్లమోతు వెంకటనర్సయ్య, కమిటీ సభ్యులు వల్లభనేని అశోక్, గోపికృష్ణ, మాలపోలు చంద్రశేఖర్, సునీల్, డి. ప్రేమ్, లింగరాజు, డి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలను 10:30 లోపు ఇంటికి పంపించాలి:

## సామాజిక కార్యకర్త గంధం సైదులు



జనసముద్రం న్యూస్,మునగాల,ఏప్రిల్ 3:

ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ఉపాధి హామీ కూలీలను కొలత పూర్తయ్యే సమయానికి 10:30గంటలకు ఇంటికి పంపించాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు మాజీ వార్డ్ మెంబర్ దేవరం శ్రీనివాస్ రెడ్డిలు ఆఫీసర్లను కోరారు. బుధవారం మునగాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ లను తీసుకెళ్లి కూలీలు పడే ఇబ్బందులను క్షేత్రస్థాయిలో చూపించడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మునగాల మండలంలో పలుచోట్ల కూలీలతో పనులు చేయిస్తున్న విషయం తెలిసిందే. కూలీలు పనిచేస్తున్న చోట ప్రభుత్వ ఆదేశాల మేరకు కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న మండలంలో ఎక్కడ అమలు చేయడం లేదు. మరియు పనుల కోసం వచ్చిన కూలీలను కొన్ని గ్రామాల్లో లిమధ్యాహ్నం 12 గంటల వరకు ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు చేయిస్తూనే ఉన్నారు. దీనివల్ల లిఎండ తీవ్రత ఎక్కువై వృద్ధులు, మహిళలు, వికలాంగులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. పనిచేసే ప్రదేశంలో టెంట్లు, తాగునీరు సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఎక్కడ అమలు చేయడం లేదు. ఈ విషయంలో సంబంధిత ఆఫీసర్ల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. కూలీలు పనికి వెళ్లకుంటే వారి జాబ్ కార్డులు రద్దు అవుతాయని సిబ్బంది కూలీలను భయపెడుతున్నారు. మరియు లి12 గంటల వరకు పని ప్రదేశంలో ఉండకుంటే మరుసటి రోజు నుంచి పనికిరావద్దంటూ ఫీల్డ్ అసిస్టెంట్ లు కూలీలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని తమరు పరిశీలించి తక్షణమే కూలీలకు ఉదయం 10:30 లోపు ఇంటికి పంపించవలసిందిగా కోరుతున్నాము.

## చెక్ పోస్టుల వద్ద తనిఖీలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్

## దెందులూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారిని బి .లావణ్య వేణి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా

టౌన్ రిపోర్టర్ ,పెదపాడు/ఏప్రియల్ 3:

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చెక్ పోస్టుల వద్ద పోలీసులు జరుపుతున్న తనిఖీలను జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు దెందులూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారిణి బి. లావణ్య వేణి బుధవారం స్వయంగా పరిశీలించారు.

పెదపాడు మండలం కలపర్రు టోల్ ప్లాజా సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్ పోస్ట్ ను జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.

జిల్లావ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలవుతున్న క్రమంలో జిల్లా సరిహద్దులతో పాటు పలు ముఖ్య ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాధీన పరచుకున్న నగదును స్ట్రాంగ్ రూమ్ లో అప్పగించడం జరుగుతుందన్నారు.నగదు తీసుకు వెళ్ళే సమయంలో సంబంధిత పత్రాలు తమతో ఉంచుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.. ఈ తనిఖీలో పెదపాడు ఎస్సై కె శుభశేకర్, తాసిల్దార్ భావన్నారాయణ,ఎంపిడిఓ తేజ రతన్ ఉన్నారు.

## టిడిపి అభ్యర్థి ఎన్. రాఘవేంద్ర రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారం

## భవిష్యత్తు కోసం టిడిపి గెలుపు : ఎన్.రామకృష్ణారెడ్డి





జనసముద్రం ప్రతినిధి, పెద్దకడుబూరు :

మండల పరిధిలోని తారాపురం. రంగాపురం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు బసల దొడ్డి ఈరన్న ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టి ఉమ్మడి అభ్యర్థి ఎన్.రాఘవేందర్ రెడ్డి, సోదరుడు ఎన్.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా జగన్ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ టిడిపి ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారపర్వం కొనసాగించారు. ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రజలతో మమేకమవుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తమను గెలిపిస్తే అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు.అధికారంలోకి రాగానే స్థానిక సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గ్రామంలో ఉన్న త్రాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని గ్రామస్తులకు భరోసా కల్పించారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో మండల నాయకులు జలజీవన్ మిషన్ కింద త్రాగునీరు సమస్యలు పరిష్కరిస్తామని వాటిని పరిష్కరించుకోకుండా టెండర్లు పలికి డబ్బులు మాత్రం మాయం చేస్తారని రామకృష్ణ రెడ్డి మండల నాయకులపై మండిపడ్డారు ఏదేమైనప్పటికీ గ్రామంలో త్రాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున .మీసేవ ఆంజనేయ. వాల్మీకి అంజి.తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పాత రెడ్యాల లో నాభి శిలా అభయాంజనేయ స్వామి ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనోత్సవములు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 3

మహబూబాబాద్ మండలం పాత రెడ్యాల గ్రామంలో నాభిశిల (బొడ్రాయి) అభయాంజనేయ స్వామి మరియు ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవములు వేడుకగా బుధవారం ఉదయం 9 21 నిమిషములకు వేద పండితుల ఆధ్వర్యంలో బొడ్రాయి పునప్రతిస్తాపనోత్సవం ఘనంగా జరిగింది బుధవారం ఉదయం ఏడు గంటలకు గణపతి పూజ కర్మనహపుణ్యాహవాచనం ఆదివాసాంగ హెూమాలు సంభారహెూమాలు కర్తన్యాసం దాతున్యాసం బీజవ్యాసం వివిధ ఉత్సవ కార్యక్రమాల అనంతరం ఉదయం 921 నిమిషములకు వేదపండితులచే సన్నాయి మేళాల ధ్వనుల మధ్య ఏకకాలంలో దేవత ఎంత స్థాపన విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట కళాన్యాసం దేను దర్శనం వైదిక బలిహరణం మహా పూర్ణాహుతి కలశ ఉద్వాసన అవభ్రుద స్నానం మహాదాశీర్వచనం పండిత సత్కారం ఘనంగా నిర్వహించబడింది ఈ వేడుకలకు మానుకోట మండలంలోనే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు సమర్పించి పునప్రతిస్తాపనోత్సవ కార్యక్రమాలను తిలకించారు ముందుగా విగ్రహ నాభిశిల ప్రతిష్ఠాప న ముందు గ్రామ కమిటీ సభ్యులచే మరియు ప్రముఖులచే



నవధాన్యాలు ప్రతిష్టాపనలో వేసి కార్యక్రమాన్ని కొనసాగించారు ఈ కార్యక్రమాలకు మానుకోట ఎంపీ మాలోత్ కవిత మానుకోట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మరియు రెడ్యాల సర్పంచ్ మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,ఎన్ ఆర్ ఐ విజయ్ కాంత్ రెడ్డి ఎంపిటిసి చింతల లలిత తదితరులు అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సందడి చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజకీయ ప్రముఖులు మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణ తోటి కార్యక్రమం విజయవంతం అయిందని దీనికి సహకరించిన వారందరికీపేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గ్రామ దేవత అమ్మవారి, హనుమంతుని మరియు ముత్యాలమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు వర్ధిల్లాలని ప్రార్ధించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య సన్నాయి మేళాల మధ్య భక్తుల జయ జయ ధ్వనుల మధ్య జై శ్రీరామ్ జై హనుమాన్ అనే నామస్మరణతో పాత రెడ్యాల మారుమోగింది ఈ వేడుకలకు మహిళా భక్తులు మరియు కమిటీ సభ్యులు సాంప్రదాయ దుస్తులు ధరించి మంగళ హారతులతో హెూమాలు తిలకించారు ఈ వేడుకల్లో వేద పండితులు కృష్ణ కిషోర్ త్రిపాఠి, భార్గవ శర్మ, అభిషేక్ శర్మ, కౌశిక్ శర్మ పాల్గొనగా ప్రతిష్టాపన గ్రామ కమిటీ సభ్యులు మేడ భద్రయ్య, బుర్ర శ్రీరాములు, గంధసిరి వీరన్న, సుదగాని సతీష్, నూకల రవి, నూకల వెంకటయ్య, కల్తి కిరణ్ ,ఐలబోయిన పొట్టయ్య (ఉపాధ్యాయులు) సుదగాని రవి, కాసుల రవి కిరణ్, సుధ గాని ప్రభాకర్, పొన్నం వీరేందర్, అయిలబోయిన వెంకటేశ్వర్లు, నారాయణ, రమేష్ ,కురుస విష్ణు, షేక్ ఇమామ్, దామోదర చారి, పడిగే నాగయ్య, పడగ ముసలయ్య మరియు ఇతర కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# ఉత్తర్వు 317 కు తూట్లు పొడుస్తూ పోలీస్ కానిస్టేబుల్ యం.డి. పాషా కు వత్తాసు పలుకుతున్న:సి.పి. అభిషేక్ మహంతీ.








జనసముద్రంన్యూస్ జమ్మికుంట
(టౌన్ ప్రతినిధి: 3 ఏప్రిల్

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖలో ఉత్తర్వు 317 అమలు చేయడంలో కరీంనగర్ సిపి (కమీషనర్ ఆఫ్ పోలీస్) "అభిషేక్ మహంతీ" అలసత్వం కనబరుస్తున్నారని ప్రశ్నించే గొంతుక, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం.రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.

హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ఎం.డి పాషా నిబంధనలకు విరుద్ధంగా, ఉత్తర్వు 317 ను తుంగలో తొక్కి పోలీస్ బాసులను కరెన్సీ నోట్లతో కనుసైగల్లో పెట్టుకుని తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. పోలీస్ కానిస్టేబుల్ ఎం.డి. పాషా కు వత్తాసు పలకడం కరీంనగర్ సి.పి. అభిషేక్ మహంతీ పని తీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు. గత హుజురాబాద్ మాజీ ఏసిపి సుందరగిరి శ్రీనివాస్ ప్రధాన అనుచరులలో ఎం.డి. పాషా ఒకరు. విధులు ఒకచోట, వేతనం మరొక చోట పొందుతూ ఉన్నప్పటికినీ పోలీసు ఉన్నతాధికారులు నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించే ఎం.డి. పాషా కరీంనగర్ జిల్లా కేంద్రంలో సుమారు రూ: 2 కోట్ల విలువగల భవన నిర్మాణం చేపట్టడం లో పోలీస్ శాఖ వర్గాల్లో గుసగుసలు మొదలయ్యాయి. ఇటీవలనే పోలీసుల పనితీరు మారాలని హైకోర్టు మందలించిన విషయం విధితమే.

హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రధానంగా ఇల్లందకుంట, జమ్మికుంట, వీణవంక పోలీస్ స్టేషన్లలో స్పెషల్ టీంలు ఏర్పాటు చేసినప్పటికినీ ఎస్.హెచ్.వో.లుతమదైనశైలిలోదూసుకుపోతున్నారు .సామాన్య ప్రజలు ఇచ్చే దరఖాస్తులను చెత్తబుట్టలకే పరిమితం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతుక, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య పై అక్రమ కేసులు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతుంటారు. కరీంనగర్ సి.పి. "అభిషేక్ మహంతీ" పోలీస్ స్టేషన్ల పర్యవేక్షణలో భాగంగా ఇటీవల ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వు 317 ను తుంగలో తొక్కి విధులు నిర్వహించే పోలీస్ కానిస్టేబుల్ ఎం.డి. పాషాను గుర్తించలేకపోయారు. ఏదో తూతూ మంత్రంగా పోలీస్ స్టేషన్ లను తనిఖీలు చేసి బయటపడుతున్నారు. ఇటీవలనే మానకొండూర్ సిఐ రాజ్ కుమార్ వింత చేష్టలు పై తెలంగాణ డిజిపి "రవి గుప్త" వరకు వెళ్ళవలసి వచ్చింది.విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు. కొందరు ఎస్.హెచ్.వో. లు మహిళా ప్రజా ప్రతినిధులు వారి భర్తలకు బానిసలుగా వ్యవహరిస్తున్నారు. సి.పి. అభిషేక్ మహంతీ కేవలం కరీంనగర్ జిల్లా కేంద్రానికే ఎక్కువ మొత్తంలో ప్రియారిటి ఇస్తున్నారని క్షేత్రస్థాయిలో, గ్రామాలలో జరిగే దందాలను అరికట్టలేకపోతున్నారు. జమ్మికుంట లో ఓ జర్నలిస్టు పై "మాయ లేడి" దాడి జరిగిన విషయం పై జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా ఎలక్షన్ కోడ్ ఉన్నది అనే సాకుతో జమ్మికుంట యస్. హెచ్. ఓ. వరంగటి రవి "డిలే" (నిర్లక్ష్యం) కనబరుస్తున్నారు.ఈ విషయం గ్రామాలలో మేధావి వర్గాలలో చర్చనీయాంశంగా మారింది. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు పెండింగ్లోఉన్నాయనిఫిర్యాదుదారులువాపోతున్నారు. వాటిపై దృష్టి కేంద్రీకరించడంలోనూ, సమస్యలను పరిష్కరించడంలోనూ, విచారణ చేపట్టడంలో పూర్తిస్థాయిలో సిపి "అభిషేక్ మహంతీ" విఫలమయ్యారని ప్రశ్నించే గొంతుక, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం.రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# మంచిర్యాల - వరంగల్ గ్రీన్ ఫీల్డ్ కారిడార్ నిర్మాణానికి భూ సేకరణ ప్రతిపాదనలు రూపొందించాలి: అదనపు కలెక్టర్ జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్


జనసముద్రం,ఏప్రిల్ 03
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

వరంగల్ -మంచిర్యాల మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలు శనివారం లోగా సంబంధిత నివేదికలు సమర్పించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణ సర్వే ప్రతిపాదనల రూపకల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, వరంగల్-మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి కోసం పెద్దపల్లి జిల్లాలోని మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లో అవసరమైన భూ సేకరణ చేపట్టుటకు సర్వే చేసి ప్రతిపాదనలను శనివారం నాటికి సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.





రోడ్లు, భవనాల శాఖ, అటవీ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ ఇంట్రా, ఉద్యానవన శాఖ అధికారులతో జాతీయ రహదారి నిర్మించడం వల్ల ఆయా శాఖల పరిధిలో కలిగే నష్టాలకు, వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలు, అదే విధంగా సేకరించాల్సిన భూమి , రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం, తదితర అంశాలపై సంపూర్ణ నివేదిక రూపొందించాలని అన్నారు.

జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయే 455 మంది రైతులకు నష్ట పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం 36 కోట్లు మంజూరు చేసిందని, రామగిరి, ముత్తారం, మంథని తహసిల్దారులు సంబంధిత రైతుల ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి శనివారం నాటికి సమర్పించాలని, రైతులకు నష్టపరిహారం సొమ్ము వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్.,ఆర్.అండ్ బి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# తాజ్ పూర్ లో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ కురుమ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య కురుమ 97వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళర్పించారు.ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ 17 ఏళ్ల చిరుప్రయంలోనే గడీల పాలనకు వ్యతిరేకంగా నిజాంరక్కసి మూకలకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన ఘన చరిత్ర దొడ్డి కొమురయ్యదని అన్నారు.

ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమం లో వరిగంటి రమేష్ గౌడ్,రాంపల్లి అరుణ్ కుమార్, పల్లెపాటి రామస్వామి,పండుగ కిరణ్,సోమన నగేష్, బొమ్మరపు బాలరాజ్,ఎస్ కే యాకూబ్,ఎస్కేహైమత్,ఉడుతరాజు,దేవుని బాలయ్య, దేవలూరి భాస్కర్,ఎడమైన భాస్కర్,సోమన బాలయ్య,



ర్యకాల నరసింహ, బిక్కూరి మహేష్,బీట్కూరి రమేష్, బీట్కూరి మల్లేష్,బిట్కూరి సురేష్, బాంద్ర రమేష్,బీట్కూరి బాలరాజ్,బిట్కూరి లక్ష్మణ్,గుల్లని సాయిలు,రాంపల్లి శ్రీరాములు, పండుగ రమేష్,గుల్లని అశోక్,గుల్లని సురేష్,గుల్లని కొండల్,బీట్కూరి బిక్షపతి,ఎస్ కే జమాల్, బిట్కూరు లోకేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# టి పి సి సి మెంబర్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ఆదేశానుసారం మహా పాదయాత్ర.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,
జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 3:

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ నుంచి లకావత్ లక్ష్మి నారాయణ నాయక్ ఆదేశాల మేరకు లంబాడి హక్కుల పోరాట సమతి ఏక్ మాత్రో రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిగా ఎన్నుకోబడాలని అదేవిదంగా పన్నెండు కోట్ల లంబాడీలు మరియు భారతదేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారని వాంకు డోత్ మంగీలాల్ నాయక్ అన్నారు.అనంత్రాద్రి వెంకటేశ్వరుని దీవెనలు రాహుల్ గాంధీ పై ఉండాలని జిల్లా కేంద్రములోని అంబేద్కర్ బొమ్మ నుంచి అనంత్రాద్రి వరకు మహా పాదయాత్ర చేయటం జరిగిందని అన్నారు.

అదేవిదంగా ముప్పై సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న డాక్టర్ లకావత్ లక్ష్మి నారాయణ నాయక్ కి రాజ్జసభ సీట్ ఇవ్వాలని సి ఎమ్ రేవంత్ అన్నని మరియు కాంగ్రెస్ అధిష్టానానికి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఇవ్వాలని కోరినారు.ఈ పాదయాత్రలో నాతో పాల్గొన్న వారందరికీ ధాన్యవాదాలు తెపినారు. ఈ పాదయాత్రలో మోహన్, అశోక్, శాంతి, పద్మ, మంగమ్మ ఇంకా ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలనే నాయకులుగా తయారు చేస్తాం: మాజీ మంత్రి హరీష్ రావు

యాదాద్రి భువనగిరి జిల్లా
ఏప్రిల్.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగాహాజరై మాట్లాడారు.

బీఆర్ఎస్ కార్యకర్తలనే నాయకులుగా తయారు చేస్తామనిఅన్నారు.గేట్లుతెరిస్తేకొంతమందిపైరవీకారులు, పదవి బ్రోకర్లు పోతారేమో కానీ బీఆర్ఎస్ పార్టీకి ఆత్మగౌరవం గల కార్యకర్తలు ఉన్నారని ఆయన ఆయన అన్నారు.



# నల్లగొండ లో జరిగిన విజయసంకల్ప మహా సమ్మేళనం



జనసముద్రం న్యూస్,మునగాల,ఏప్రిల్.03:

బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్య రెడ్డి అధ్యక్షతన, నల్గొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపుడి సైదిరెడ్డి సమక్షంలో తెలంగాణా అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర రెడ్డి చేతుల మీదుగా బీజేపీ పార్టీలోకి కలకోవ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు మండవ చిన్న సైదులు నేలమర్రి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలకమర్రి గోవిందచారి కండువా కప్పి బీజేపీలో చేర్చుకోవటం జరిగింది.

ఇట్టి కార్యక్రమములో మునగాల మండల అధ్యక్షులు భద్రంరాజు కృష్ణప్రసాద్ , ఓబిసి జిల్లా అధ్యక్షులు అంబళ్ళ నరేష్ , మండల యువమోర్చ అధ్యక్షడు పనస కోటి , మండల జనరల్ సెక్రెటరీ రణబోతు శ్రీనివాస్ రెడ్డి, మండల సెక్రటరీ బెల్లంకొండ మధు , కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు మైలారిశెట్టి నాగేశ్వరరావు ఓ బి సి మండల అధ్యక్షులు దాసరి మధు , కొంపల్లి ప్రశాంత్, బెల్లంకొండ నాగరాజు తదితరులు పాల్గొనటం జరిగింది.

# టీజేయు ఆధ్వర్యంలో ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ కి ఘన సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా(ఏప్రిల్.03)

జనసముద్రం న్యూస్ ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏక్రీవంగా ఎన్నికైన జూకంటి రవీందర్ ని వారి కార్యాలయంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.ఈ కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రావుల రవీందర్ రెడ్డి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్ మరియు ఆలేరు మండల అధ్యక్షులు



చింత కింది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాతానిగూడెంలో వ్యక్తి ఆత్మహత్య

కామేపల్లి మండలం,జనసముద్రం ఏప్రిల్ 3

కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన నల్లపాటి రామనాథం (55) మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకుండా, ఉండగా తన భార్య అయినా కోటమ్మ ఎందుకు అలా మద్యం తాగుతున్న నీ ఆరోగ్యం బాగాలేదు అని మందలించినందుకు, మనస్థాపం చెంది గత వారం రోజుల క్రితం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగులు మందు త్రాగగా చికిత్స నిమిత్తం ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం చేపిస్తుండగా ఈరోజు ఉదయం చికిత్స పొందుతూ మరణించినాడు, ఇట్టి సంఘటన పేర్కొంటూ మృతుని భార్య కోటమ్మ కామేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ గారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.